16 పేజీలు సంపుటి 6 సంచిక 13 1 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 20-12-77 1 రూపాయి

కాగడా

అగ్రనటుల అంతస్తుకు గట్టిదెబ్బ
ముఖ్యమంత్రి సహాయ నిరాకరణ
ప్రజల్లో ఒక రకపు ఏవగింపు
ప్రదర్శనల్లో పలు పరాజయాలు




అనేక దృశ్యాలు
విషాద గాధలు


తారల సంఘం తుఫాన్ యాత్ర







బ్రతికి బయటపడ్డవారి కథనాలు















గుంటూరు హాస్పిటల్లో క్షతగాత్రులతో వికలాంగులతో







ప్రెస్‌మీట్‌లో

కొత్త సంగతులు

సొంతలాభం కొంతమానుక పొరుగువాడికి సాయపడవోయ్

తెలుగు సినీ ఆర్టిస్టు అసోసియేషన్ సభ్యులు తుఫాన్ పీడితప్రాంతాలకు స్వయంగాపోయి, వాహనాలు నడవని మారుమూల ప్రాంతాలకు కాలినడకన ప్రయాణాలు సాగించి, సుమారు పదిహేను వందల కుటుంబాలకు సహాయమందించి వచ్చారు. ప్రతికుటుంబానికి ఒకచీర ఒక దుప్పటి ఒక పంచెలచాపు రెండుగ్లాసులు రెండు కంచాలు ఒకలైటు ఉప్పుకారం చింతపండు వగైరా సహకారంగా అందించారు. అసోసియేషన్‌కు చెందిన ట్రస్టు నుంచి యాభై వేలుతీసి అందుకు మరో యాభై వేలు కళాకారుల వ్యక్తిగత చందాలుకలిపి ఆమొత్తంతో యీ సత్కార్యం జరిపివచ్చారు ప్రతికుటుంబాన్నీ ముఖాముఖి ఓదార్చి, పరామర్శించి. ఈమొత్తం కాక అంతకుముందే ట్రస్టునుంచి ఒకయాభై వేలూ, హైదరాబాద్ పురవీధుల్లో వసూలు చేసింది మరోయాభై వేలూ ముఖ్యమంత్రి నిధికి విరాళంగా యివ్వడం జరిగింది. బాధితులనూ పీడితప్రాంతాలనూ స్వయంగా చూసి సరాసరి సహాయమందించిన తృప్తిమిగిలింది అసోసియేషన్‌లోని కళాకారులకు. అంతేకాదు, విజయవాడలో జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్ సందర్భంగా శ్రీ సత్యనారాయణ శ్రీమతి విజయనిర్మల వగైరా మరికొన్ని విరాళాల్ని ప్రకటించడంకూడా జరిగింది. శ్రీజగ్గయ్య శ్రీ ప్రభాకరరెడ్డి శ్రీగుమ్మడి శ్రీ సత్యనారాయణల నాయకత్వంలో కృష్ణ కృష్ణంరాజు మురళీమోహన్ రంగనాథ్ మోహన్‌బాబు రావుగోపాలరావు జగ్గారావు అల్లురామలింగయ్య మోదుకూరిసత్యం కాకరాల ఆనందమోహన్ప్రభ విజయనిర్మలహేమా చౌదరి గోకిన వగైరా కళాకారులెందరో యీ సహాయ పర్యటనలో పాల్గొన్నారు. హైదరాబాదునుంచి శాండిల్య, మద్రాసునుంచి కాగడాశర్మ విజయవాడ జర్నలిస్టులు కొందరూ యీ పర్యటనలో వున్నారు. పద్మాలయ యూనిట్ సత్తిరాజు మోహన్‌రావు వగైరా ఎక్కడికక్కడ అన్ని కార్యక్రమాల్లోనూ విశేషంగా శ్రమపడ్డారు. ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రతినిధులుగా నిర్మాతలు శ్రీ పుల్లయ్య శ్రీ హనుమంతరావు శ్రీ రాఘవ శ్రీ ప్రభాకర్ యీ యాత్రను జయప్రదం చేశారు. వెళ్ళగలిగిన చోట్లకు బస్సులోనూ, అక్కడినుంచి మరికొన్ని ప్రాంతాలకు జీపుల్లోనూ ఆతర్వాత పాదయాత్రగానూ పలు ప్రాంతాలు పర్యటించారు కళాకారులు కన్నీటి కథలమధ్య. జరుగువారి పాలెంతో ప్రారంభమైన సహాయ కార్యక్రమం గోపువారిపాలెం మండపాకలు పూండ్ల గోపాలపురం ఆడవులదీవి ప్రాంతాలతో ముగిసింది. అర్ధరాత్రి అంధకారంలో కూడా పెట్రోమాక్స్ లైట్ సహాయంతో పలుగ్రామాలు పర్యటించారు కళాకారులు. శివిరాల్లో తొలిసంఘటనగా, గుంటూరు హాస్పిటల్లో క్షతగాత్రులై వికలాంగుల్ని పరామర్శించి వారికి కూడా సహాయ మందించారు. ఉప్పెన దెబ్బకు అసువులు కోల్పోయిన వారి సంఖ్య, దహనం చేయబడ్డ ప్రాంతాల్ని అంచనా వేసుకుంటే సుమారు యాభై వేలకు తేలింది. అడుగడుగునా అయినవాళ్ళని కోల్పోయిన బ్రతికున్న వాళ్ళు చెప్పిన అనేకానేక కథలు హృదయ విదారకాలు. బాధితులకు ప్రత్యక్షంగా సొంత డబ్బుతో సహకరించిన సంతృప్తి, ఎవరి పేరిటో ఎక్కడో కలక్టు చేసిన 'నిధులు' గా పంపిస్తే లభించదన్నది తేలింది కళాకారులు సాగించిన యీ పర్యటనతో.



పెళ్ళయిన కొత్తలో ప్రతి ఒకరికీ తెలుసు యీ సుఖమేమిటో. అందులోనూ పెళ్ళాం అంటే 'ఫ్రీ' గనుక గంటగంటకీ రెడీ అయిపోతూ వుంటారు కుర్రాళ్ళు. రెడీ అయినా కాకపోయినా ఆడపిల్లలకు చెందిన ఆ వెనకలో ముందులో బ్లౌజులోంచి లీలగా కనిపించే బాడీకాళ్ళో చటుక్కున రెడీ చేసేస్తూ వుంటాయి. 'గోరంతదీపం' వాణిశ్రీ శ్రీధర్ను రెడీ చేసింది!

భరాటాలు

సొంతలాభం అంతదాచుక పొరుగువాడిది దండుకోవోయ్

ఆంధ్రా యాజిటేషన్‌తో ప్రారంభమైన అగ్రనటులకూ తారలసంఘ సభ్యులకూ చెందిన వ్యత్యాసాలు తుఫాన్ సహాయాల సందర్భంగా మరోసారి బైటపడ్డాయి. అగ్రనటులు 'ప్రజాభిమానం' తో బ్రతుకుతున్న వాళ్ళే. కాదనం. కాని వాళ్ళకి ప్రజాభిమానంకన్నా ఏ ప్రభుత్వముంటే ఆ ప్రభుత్వ నాయకుల 'అభిమానం' ముఖ్యం. ఈ అగ్రనటులు ఏ ముఖ్యమంత్రి వుంటే ఆముఖ్యమంత్రికి సర్వదా చెంచాలుగా ఉపయోగపడుతూ ప్రయోజనాలు పొందినవాళ్ళే. సంజీవ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నంతకాలమూ ఆయన్ను పరివేష్టించి తిరిగారు. బ్రహ్మానందరెడ్డిగారున్నప్పుడు ఆయనకు ప్రదక్షిణాలు చేశారు. పి. వి. నరసింహారావుగారు వున్నప్పుడు ఆయన మెప్పు కోసం ప్రజల యీప్సితాన్ని (ప్రత్యేకాంధ్ర) గడ్డిపరకగా తీసిపారేశారు. ప్రజల యీప్సితం కోసం రంగంలోకి దూకిన అసోసియేషన్ సభ్యుల మీద కత్తి కట్టారు. ఆ కత్తి అప్పటికీ యిప్పటికీ అలా వేలబడే వుంది. 'అందరమూ కలిపి సహకరిద్దాం తుఫాన్ పీడిత కుటుంబాలకు' అని సంఘసభ్యులిచ్చిన పిలుపును తిరస్కరించారు అగ్రనటులు. 'మేమే సొంతంగా చేసుకుంటాం' అన్నారు. చెరో పదివేలూ యిచ్చారు విరాళంగా! నాటక ప్రదర్శనలకు నడుం కట్టారు. పూర్వంలాగ టిక్కట్లు అమ్మించిపెట్టమనీ, ప్రభుత్వ పరంగా అన్నివిధాలా సహకరించమనీ ముఖ్య మంత్రి జలగం వెంగళరావుగార్ని కోరారు. ఇక్కడే చుక్కెదురైంది. అగ్రనటుల 'పొలిటిక్స్' అర్థంచేసుకున్నా రాయన. లక్షలకులక్షలు సంపాదిస్తూ కోటీశ్వరులైనమీరు, పదివేలివ్వడం న్యాయమా అని ముఖాలమీద కడిగిపారెయ్యలేదుగాని అంతగానూ సుఖంపెట్టి, బందోబస్తురూపంగా తప్పితే ప్రభుత్వం నుంచి యీసమయంలో మరోవిధంగా సహకారం లభించదన్నారు, ఒకవైపు తారలసంఘానికి చెందిన సహాయ కార్యకలాపాలుజయప్రదంగాసాగిపోతున్నాయి. తమకు ప్రభుత్వ సహకారం పూర్వంలా లభించదన్నది తేలిపోయింది. ప్రదర్శనలా, పన్నెండు కేంద్రాల్లో ఎనౌన్స్‌చేశారు. సినీ ఆర్టిస్టు అసోసియేషన్ సభ్యులై వుండి కూడా అసోసియేషన్ కార్యకలాపాల్లో సహకరించని జయసుధ జయప్రద వగైరాలు అగ్రనటులతో చేతులుకలిపారు, వున్న చిత్రాల్ని చూసుకుని రానున్న మార్కెట్‌ను తలంచీ! ఈ జయసుధలూ జయప్రదలూ అగ్రనటుల కారణంగా వెలుగులోకి వచ్చినవాళ్ళు కారు. కాని యిప్పుడు ఆటుమార్కెట్ పుష్కలంగా దొరికింది గనుక 'తూ—నాబొడ్డు' చెప్పారు అసోసియేషన్ సభ్యులకు. అప్పుడు వాణిశ్రీమీద అంత అలజడి లేవదీసిన అసోసియేషన్ యిప్పుడే చర్యతీసుకోగలదట యీ క్రమశిక్షణా విరహితులమీద? నిర్మాతల సంఘం అసోసియేషన్ సభ్యుల సహాయ పర్యటన సందర్భంగా తారలందరికీ 'సెలవు' ప్రకటించింది. అయినా పాల్గొనలేదువీరు! అగ్రనటుల 'నాటకాల్లో' పాత్రధారులయారు!

* * *

అగ్రనటుల నాటకాల వసూళ్ళకు ప్రభుత్వ సహకారం లభించలేదు. కాని ప్రతి కేంద్రంలోనూ వారు లక్షనుంచి రెండు లక్షల వరకూ వసూలు చేస్తూనే వున్నారు! ఇందులో విచిత్రమేదీ లేదనీ, వారు ముందుగా అనుకున్న ప్రకారమే జరుగుతోందనీ అంటున్నారు పలువురు! 'సొంతానికి చెందిన సుమారు పదిహేను లక్షల బ్లాక్‌మనీ బయటకు రాక తప్పదిప్పుడు' అని వ్యాఖ్యానిస్తున్నారు కొందరు 'యదార్థంగా వస్తున్న వసూళ్ళను బట్టి! 'గత్యంతరంలేదు! ఎంతగా సొంతం

(తరువాయి 7 వ పేజీలో)

మాటా-మంతీ

"అమరదీపం" చిత్రం మొన్ననే చూశాను. ఇంత ఆలస్యంగా చూసినందుకు నన్ను నేనే తిట్టుకున్నాను. చాలా బాగుంది. అయితే చిత్రం కథ విషయంలో అనేక సందేహాలు కలిగాయి. దర్శకత్వపు తీరు బాగుండటంవల్ల అవేమీ పట్టింపులోకి రావు. రాఘవేంద్రరావు టాలెంటు దినదిన ప్రవర్ధమానమవుతోంది, అతని అదృష్టంతోబాటుగా. కృష్ణంరాజు కూడా నటనలో కొంత ఇమేజ్ సృష్టించుకోగలిగాడు. ప్రతి సన్నివేశంలోనూ ఎక్కడా 'ఇతను నటిస్తున్నాడు' అనిపించకుండా, ఫీలింగ్స్ తెచ్చుకోవడానికి కష్టపడుతున్నాడు అనుకోవడానికి వీల్లేకుండా, చక్కగా, యీజీగా నటించాడు. పెద్ద పెద్ద నటులకన్నా యితనే నయం అనిపించింది. అలాగే కొత్తనటి మాధవి చాలా చురుకుగా నటించి సెబాష్ అనిపించుకుంది. నిజానికి జయసుధ యిందులో హీరోయిన్ అయినప్పటికీ ఆమెకంటె ఎక్కువగా మాధవి నటనే ప్రేక్షకుల హృదయాలలో ముద్ర వేసుకుంటుంది. కాంతారావుగారి సెలక్షన్ అమోఘమైందే. మెచ్చుకోక తప్పదు.

* * *

ఆమధ్య సినీహెరాల్డు పత్రికలో గాయకుడు శ్రీ వి. రామకృష్ణతో ఒక ఇంటర్వ్యూ చదివాను. రామకృష్ణ ఎ. ఎన్. ఆర్. ఎన్. టి. ఆర్ ల గురించి ఏదో పొగుడుతూ, ఆయిద్దరే తన అభివృద్ధికి మూల కారకులని చెప్పుకున్నాడు. ఆయిద్దరూ అంటే చాలామందికిలాగే రామకృష్ణకు కూడా భయం జాస్తీలా ఉంది! అతని అభివృద్ధికి వాళ్ళిద్దరూ కొంత కారకులై ఉండొచ్చు! కానీ ఆయిద్దరే అని మిగతా వారిని మరిచిపోవడం రామకృష్ణకు తగదు! అక్కినేని గురించే దుక్కిపాటి మధుసూదనరావుగారు రామకృష్ణను తెచ్చారన్నది అందరికీ తెలుసు. ఆ తరువాత నాగేశ్వర్రావులాగే నటిస్తాడనుకుంటున్న శోభన్ కూడా రామకృష్ణ కంఠాన్ని వాడుకున్నాడు. కాని రెండు మూడు చిత్రాలు వరసగా దెబ్బతినడంతో యిద్దరూ వొదులుకున్నారు! అప్పుడు రామారావుగారు కొంచం యిష్టపడి కొన్ని పిక్చర్లలో రామకృష్ణ కంఠాన్ని తీసుకున్నారు! తన స్వంత చిత్రం కర్ణలో పద్యాలు పాడించారు. కర్ణలో కృష్ణ పాత్రకాయన ఎంత విలువ యిచ్చారో కళ్ళారా చూశాం కదా! ఆ పాత్రకు రామకృష్ణ కంఠాన్ని వాడుకోవడంలో రామారావు ఔచిత్యం మాటేమోగాని, ఉద్దేశం మాత్రం గొప్పగా బోధపడింది! తను తీయబోయే శ్రీరామపట్టాభిషేకంలో ఏవో కొన్ని పద్యాలు పాడించారట. అంతే. దానికే రామకృష్ణ చంకలు గుద్దుకోవడం ఏం బాగాలేదు! నిజంగా రామారావుకే రామకృష్ణను పైకి తీసుకురావాలనిపిస్తే సంగీతపరమైన అక్బర్, సలీం, అనార్కలీలో అన్నిపాటలూ అతని చేతనే పాడించాల్సింది. బాలకృష్ణ లేక కంఠానికి చక్కగా సరిపోవును.

ఇక అక్కినేని క్షేత్రయ్య, సెక్రటరీ, మహాత్ముడు మొదలగు చిత్రాలు కథాబలం లేక, ఆ పాత్రల్లో అక్కినేనిని చూడలేక ప్రేక్షకులు త్రిప్పికొడితే, పాపం అక్కినేని భయపడిపోయి వెంటనే బాలసుబ్రహ్మణ్యాన్ని ఎంచుకున్నారు! స్టారుండాలి గాని ఎవరుపాడితే ఏముందట? బాలసుబ్రహ్మణ్యం పాడిన చిత్రాలు మరీ అట్టర్ ఫ్లాపులైపోయాయి! ఇప్పుడు తిరిగి మళ్ళీ "దేవదాసు మళ్ళీ పుట్టాడు" చిత్రానికి రామకృష్ణ కంఠాన్నే తీసుకున్నారు! ఇలా పెద్దవాళ్ళు సమయానుకూలంగా ప్రవర్తిస్తూ, ఇదంతా నిర్మాతల యిష్టంమీద జరుగుతోందేతప్ప ఏ గాయకుడైనా మాకు ఒకటేనని స్టేట్‌మెంట్లు యిస్తుంటారు!

ఏమైనా రామకృష్ణ అగ్రనటులకు భయపడకూడదు. ఎందుకంటే రామకృష్ణకు భవిష్యత్తు నిచ్చినవారిలో కృష్ణంరాజు ఒకడు. ఆయన తన స్వంత చిత్రాలలో రామకృష్ణనేతప్ప మరోగాయకుడ్ని తన పాత్రకు ఉపయోగించుకోలేదు. సంగీతానికి ప్రాధాన్యత నిచ్చి తీసిన భక్తకన్నప్ప చిత్రంలోకూడా కృష్ణంరాజు రామకృష్ణకే ప్రాధాన్యత నిచ్చారు. ఆ చిత్రంలోని పాటలు బాగా హిట్టవడం చూసే "చక్రధారి" చిత్రానికి మానేద్దామనుకునికూడా మళ్ళీ రామకృష్ణనే ఎన్నుకున్నారు అక్కినేని, లేదా సదరు నిర్మాతలు!

రామకృష్ణ తన అభివృద్ధికి కారకులైన వారిగురించి కృతజ్ఞతలు చెప్పుకునేప్పుడు కృష్ణంరాజును గుర్తుంచుకోవాలి. రామకృష్ణ పాటంటే చెవికోసుకుని వినేవాళ్ళలో నేను ప్రథముడ్ని. కనుక అతని అభివృద్ధిని కాంక్షిస్తూ యీ హెచ్చరిక చేస్తున్నాను. ఏదో చిత్రంలో కృష్ణకూడా రామకృష్ణ కంఠాన్ని వాడుకున్నట్లు గుర్తు!

* * *

ఆమధ్య "ఖూన్ హసీనా" అన్న హిందీ సినిమా చూశాను. ఒకే ఒక సన్నివేశం నన్ను కదిలించివేసింది. జీవితాంతం గుర్తుంచుకోదగ్గ సన్నివేశంఅది. నేనేకాదు; ప్రతిఒక్కరూ ఆ సన్నివేశాన్ని గుర్తుంచుకోవాలి. ఇంతకీ ఆ సన్నివేశం ఏమిటంటే—

ఆ చిత్రంలో ఒక హిందువు, ఒక ముసల్మాను మంచి స్నేహితులు. ఒకరంటే ఒకరికి ప్రాణం. ముసల్మాను ఆ ఊళ్ళో టీచరు. ఒకరోజు టీచరు వీధిలోంచి వస్తూండగా ఒకపెద్ద రౌడీగాడు

(తరువాయి 10 వ పేజీలో)



పెళ్ళం అయితే యింత కాకా పట్టవలసిన పనుండదు. అయితే అనితను చూస్తే పెళ్ళయిన పిల్ల లక్షణాలే కనిపిస్తున్నాయి. అంతకు ముందెక్కడెక్కడో బలమైన దెబ్బలు తిన్న ఆడదెవత్తీ ఎంతమంచివాడైనా మరో పురుషుణ్ణి నమ్మదు. అందునా సాక్షిరంగారావుది టక్లేక్. ముఖం మార్చుకుని సహకరిస్తుందా లేదా అన్నది 'పట్నవాసం'లో మాత్రమే తెలుస్తుంది'!

సమీక్ష

పాఠకులారా! ఈ క్రింద పది "క్లూ" లున్నాయి. వీటితో మీరో చిత్రంపేరు వూహించాలి, అది యీమధ్యనే విడుదల అయింది. ఊహించండి.

1. ఫార్ములాను మరచిపోకుండా ఒకదర్శకుడు తనకథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో అందించిన చిత్రం.

2. జైల్లో ఎన్నిరోజులున్నా గెడ్డం మాయకుండా ట్రిమ్‌గా మన ఎవర్‌గ్రీన్, డాక్టరేట్ హీరోని చూపించిన చిత్రం.

3. అంతేకాదు, జైల్లోనుంచి తప్పించుకుని పారిపోతూ ఎవరికీ తెలియకుండా (మనకూ తనకూ చివరకు దర్శకునికి కూడా తెలియకుండా) డ్రెస్ మారిపోయి సదరు హీరో ట్రిమ్‌గా కనిపించిన చిత్రం.

4. తండ్రి చనిపోయాడని తనగోడు చెప్పుకుందుకు భార్యవస్తే జైల్లో ఉన్న హీరో సానుభూతిగా ఒక్కమాటకూడా మాట్లాడకుండా బిర్రబిగుసుకుపోయి నటించిన చిత్రం.

5. జంతర్ మంతర్ (మనం మారుద్దామనుకుంటున్న విఠలాచార్య మార్కు) ఊతపదంతో మన అగ్రనటుడు అదరగొట్టేసిన చిత్రం.

6. సీమనుంచి వచ్చావు—పిల్లుగారి కావాలా" అన్నపాటవున్న చిత్రం.

(ఏమిటీ "పిట్టిగారె" అని పాటలో వున్నాదా? అయ్యా! క్షమించండి. జయమాలిని అభినయం "పిల్లుగారెను" గుర్తుకు తెచ్చింది.)

7. బేక్ ప్రొజెక్షన్‌తో క్లయిమాక్సు నడిచిన చిత్రం.

8. ఆఫ్ బీట్ చిత్రాలూ ఆర్టుచిత్రాలూ రాజ్యమేలుతున్న యీరోజుల్లో "మావద్ద తుల్ని మేం వదులుకోం—మా ఇమేజ్‌లకు ఫ్రేం కట్టించేశాం—అంటూ దర్శకుడూ నటుడూ అందించిన వీధి భాగోతం, లేక భామాకలాపం స్థాయిలో ఉన్న చిత్రం.

9. హీరో హీరోయిన్ల సరసాలలో మరో కొత్తమలుపు, ఒకరినొకరు"పిర్ర" మీద కొట్టుకోవడం ఉన్నచిత్రం.

(ఏమిటీ "పిర్ర" అన్నపదం ఎబ్బెట్టుగా....! అయ్యా! నేనొప్పుకోను ఈ "పిర్ర" అన్నడైలాగ్ ఆ చిత్రంలోనే వుంది. కావాలంటే "వెండితెర" మీద చూడండి.

10. ఈచిత్రంలో ఉన్న జయమాలిని నృత్యం (మురళీమోహన్‌తో) వాత్సాయనుడి కామసూత్రాల ప్రాతిపదికతో రూపొందింది.

ఈ చిత్రంపేరు యీపాటికి మీరు గ్రహించే వుంటారు. ఇంకా తట్టకపోతే దీనికి సమాధానం నాలుగే అక్షరాలు. మొదటి అక్షరం 'అ'. చివరి అక్షరం "డు". సమాధానం మీ దగ్గరే వుంచుకోండి.

—చక్రవర్తి, హైదరాబాద్

ఎడిటర్సు మెయిల్



రాజకుమార్—వాల్తేరు

అమధ్య అయిదుభాషల తార భారతి శ్యామ్ బెనిగల్ చిత్రం 'నిశాంత్' సగందాకా చూసి 'అసహ్యం' వేసి తిరిగొచ్చేసిందట. కామెంట్ ప్లీజ్ ?

ఆపోడుగంటే నాకెంతో యిష్టం. ఆమెకే నా ఓటు ! 'నిశాంత్' నేను చూడలేదు !

శ్యామ్‌బెనిగల్ సత్యజిత్‌రాయ్ మృణాల్‌సేన్ యీ ముగ్గుర్లో మీరుఎవర్ని ఎక్కువగా లైక్‌చేస్తారు ?

మీమీదొట్టు నన్నుతిట్టకోవద్దు నిజం చెబుతున్నాను, ఆముదం తాగినంత పనౌతుంది నాకు వాళ్ళ చిత్రాలు చూస్తుంటే !

గతసంచికలో ఎక్కడోగాని 'మా జయప్రదా' అన్నారు మీరు. వరస చూస్తుంటే మీదృష్టి జయప్రద మీదకు మళ్ళుతున్నట్టుంది ?

తణుకులో నాకో 'జయప్రద' తార పిల్లింది. ఆమెనుగురించే నేనన్నది. క్షణం తీరుబడిలేని యీ జయప్రదమీద మోజుండదు నాకు !

చందా రవీందర్—పెద్దపల్లి

చెప్పుడు మాటలువిని పెళ్ళాన్నినరికేస్తాడు. ఇది ఒక సినిమా కథ. చెప్పుడు మాటలువిని పెళ్ళానికి విడాకులిచ్చి తర్వాత తప్పు తెలుసుకుంటాడు. ఇది మరో సినిమాకథ ! నిర్మాతలకు యినితప్ప కథలే దొరకడం లేదా ?

తప్పుడు సినిమాలకూడా చెప్పుడు మాటలే కారణమౌతున్నాయి. నలుగురు చేరి చప్పట్లుకొడితే అదిమంచికథ కాదని ఎలా అనుకోగలడు నిర్మాత?!

పి. సుబ్బణాచారి—రాజమండ్రి

హేమమాలిని జయమాలిని వంటి వాళ్ళిద్దరు ఒకచోట తారసపడితే ఏమాలినిని కోరుకుంటారు ?

కొత్తగా చూడవలసింది ఏముందట యింకా జయమాలినిలో ? అంతా చూసేసిందేగదా !

మీరు సలీమ్‌గానూ మీ సువిశాలసుందరి మంజుల అనార్కలిగానూ నటిస్తే డైరెక్టరు చెప్పినట్టు వింటారా మీరు ?

అనార్కలీలూ సీతలూ నచ్చరు మా మంజులకు. కొప్పుముడిపీద నుదుట ముంగురులుగూడ, గుబ్బచనుదోయి హారముల్‌గునిసియాడ బల్పసందులు కులికే తార పాత్రఒక్కటే ఆమెకిష్టం! బాధలూ కన్నీళ్ళూ వియోగాలూ చావులూ అంటే నచ్చవు మాకు !

సినిమా చూసేవాడు తనపక్కసీట్లో ఓ అమ్మాయి కూర్చుంటే బాగుంటుందనుకుంటాడు. కేవలం అలాకూర్చున్నంత మాత్రంచేత ప్రయోజనం ?

కూర్చున్న తర్వాతనే పడుకుందుకు చోటు చూసుకోవాలి. చేతికి చెయ్యి తగిలిన తర్వాత కాలిమీదకు కాలుచేరడం వ్యాకరణ సిద్ధాంతం! ఫలితంగురించి ఆలోచించకూడదన్నాడు గీతలో కృష్ణుడు. మనకృషి మనంచెయ్యాలి. అంతే !

ఆంధ్రదేశంలో రాష్ట్రపతి పాలన వస్తుందా?

జనతా వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే రావచ్చు !

అంతకుముందు స్త్రీ సుఖం ఎరుగనివాడికి శోభనంరోజు రాత్రి ఏవిధంగా వుంటుంది?

ఏదెక్కడుందో అంతుబట్టక అర్ధరాత్రిలో అర్జంటుగా చీర పాడుచేస్తాడు. పికప్ అంటూ ఏదిస్తే ఆ తర్వాత అనూపామూ చూసుకుని వ్యవహరించవచ్చు!

తుఫాన్ బాధితులకు విరివిగా విరాళం ప్రకటించి మరోసారి డేషింగ్ హీరో అనిపించుకున్నాడు హీరో కృష్ణ. జోలె పట్టుకుని వూరేగిన అగ్రనటులు సొంతం ఆ మాత్రం యివ్వలేకపోయారు. ఎందువల్ల?

కొంతమందికి డబ్బే ప్రాణం. అది తప్ప ఏదైనా చేస్తారు దానం. నేను ఒకప్పుడు ఓ తారని కాస్త డబ్బడిగాను. అదితప్ప మరేదైనా అడగండి. — తరిగేదీ అరిగేదీలేదు — తప్పకుండా యిస్తాను అంది!

తుఫాన్ బాధితులకు మీ మంజుల ఏ సహాయం చేసింది ?

చలిచలిగా వుందేమో కమ్మగా పడుకుంది పద్దెనిమిదో తేదీని. పంధొమ్మిదినలేచి తుఫాన్ తీవ్రంగా వచ్చిందట కదూ అని ప్రశ్నించింది!

మందలపురోశయ్య— బండ్లవారిపాలెం

షా కమీషను రుక్సానాను హాజరుకమ్మని కోరింది. సంజయ్‌తో వస్తుందా? ఒకత్తే వస్తుందా?

అందగత్తె అన్నది ఒంటరిగా వస్తేనే బాగుంటుందెప్పుడూ. తొందరగా విప్పి పరుచుకోవచ్చు సత్యాసత్యాల్ని!

ఇంకా ఇందిరమ్మ చుట్టూ యీ భజనపరులేమిటండీ?

తమకు వ్యక్తిత్వాలు లేనప్పుడు వున్న చోట చేరుతూ వుంటారు అసర్థులు!

మొరటోడులో జయసుధ రొమ్ముల పొంకం చూశారా? ఆ మొదళ్ళూ చివళ్ళూ కనిపుట్టించాయి. మీకు?

కాంక్ష కవ్వింపూ వున్నాయి చూపుల్లో. నాగిరెడ్డిగారింట్లో పెళ్ళి శుభలేఖలా ఆహ్వానిస్తున్నాయి పెదవులు. నిజజీవితంలో పెళ్ళి చేసుకున్నది నిజమైనా అబద్ధమైనా విగ్రహానికి చెందినంత వరకూ నలుగుడంతగా కనబడ్డంలేదు. ఆడపిల్లకి ఎక్కడెక్కడ ఏదేది ఎంతెంతగా ఎదిగేతే బాగుంటుందన్న పాఠాలు ఎన్నో చెప్పబోతోంది గోపీనాధ్‌గారి 'తల్లే చల్లనిదైవం'లో విజయ లలిత !

మొన్న తారల తుఫాన్ యాత్రలో హేమా చౌదరికి సన్నిహితుణ్ణయాను. ఆ పొంగులూ ఒంపు సొంపులూ బలంగా ఎదిగి బ్లౌజులో బిగింపబడ్డ కండలూ చూస్తే సుధల్ని ప్రదల్ని మరచిపోవచ్చు నిగనిగలాడే పనస తొనలు తప్ప పెదవులు కావని!

సెన్సారు నిబంధనల్లో త్వరలో మార్పులు రాబోతున్నాయట. అప్పుడు తెలుగు చిత్రాలు ఎలా వుంటాయి?

కమీషన్ల గొడవల్లో చస్తోంది ప్రభుత్వం. ఎలా తీసుకున్నా తీసుకోవచ్చు సినిమాలు. ఏ నిబంధనలూ రావు. వచ్చినా నామ్‌కే వాస్తే!

అగ్రనటులు నాటకాలు ఆడుతున్నారుగదా! పత్రికల్లో జరిగే పబ్లిసిటీ ఖర్చయినా వస్తుందా?

రాకపోయినా ఆ ఖర్చు భరిస్తారు సొంతంగా. ఫలితంకంటె పబ్లిసిటీయే గదా ముఖ్యం!

జయమాలిని యిక లాభంలేదు. అన్నీ జారిపోయాయి. మరో ప్రేమ రావలసిందే. ఏమంటారు?

కొందరాడవాళ్ళు కొంత కొంత జారిన తర్వాతనే కనిపిస్తారు అదోరకం కొత్త కొత్త నిగనిగలతో మిసమిసలాడుతూ. కాస్త నలిగిన ఒళ్ళున్నదాన్ని, అప్పుడే భరతనాట్యం చేసొచ్చినదాన్నీ అనుభవించే అదృష్టం కొందరికే లభిస్తుంది!

లేత మనసుల్లో నటించిన బేబీ పద్మిని అప్పుడే పెద్దదైపోవడం, అన్నీ జారిపోవడం చూశారా? ఆమెకంటె ఆచిత్రంలో హీరోయినుగా నటించిన జమునే పెళపెళ్ళాడుతోందిప్పటికీ. కారణం ఏమిటంటారు ?

బేబీగా వున్నప్పుడే చెప్పేది సెక్సు పాఠాలామె హీరోలకు! బేబీలుగా నటించిన వాళ్ళు పెద్దవాళ్ళయాక నిలదొక్కుకోలేరు. దాన్నే 'రాలుకాయ' అంటాం! రుచివుండదు. తొందరగా వాడి ఒడిలిపోతుంది!

వేంప్ పాత్రలకే సరిపోతుంది దీప విగ్రహం. ఆ ముఖంలో 'హీరోయిను' పలకదు. మరి హీరోయినుగా ఎందుకు వేసుకుంటున్నట్టు నిర్మాతలు ?

ఇప్పటి హీరోయిన్ల పాత్రలకు కావలసింది ముఖంలో సాత్వికత కాదు. పెద్ద పెద్ద సైజులూ కొల్తలూ. అవి ఆమెకున్నాయి !

అందాల రాజాలో తడిదుస్తుల్లో దీప చూపించిన పొంకాలు ఏమనిపించాయి మీకు ?

సౌకుమార్యంలేని సైజులూ అహంకారమున్న అందగత్తెలూ నచ్చవు

ఎడిటర్స్ మెయిల్

నాకు. కొత్త కొత్త నాజూకుదనం కూడా జతపడ్డప్పుడే కొత్తయి కమ్మగా భాసిస్తాయి!

పి. గణేష్‌బాబు—హైదరాబాద్

పెద్దలు ఏపనిచేసినా కొత్త ముందు (లు) వెనుక (లు) చూసి చెయ్యమంటారు. ఎందుకని?

మననమర్థత ఎంతన్నది తేల్చుకోవచ్చు వాటిని జాగ్రత్తగా సరిచూసుకుని!

1964లో తుఫాన్ విధుల యాత్రలో రామారావుతో కలిసి జోలెపట్టి తిరగడానికి నిరాకరించిన అక్కినేని నేడు ఆయనతో తిరుగుతున్నాడు. ఎందుకీ మార్పు?

మార్పు అన్నది జీవితానికి ఎంతో అవసరం. కొన్నిమార్పులు పతనాన్ని సూచిస్తాయి. మరికొన్ని మార్పులు అభివృద్ధికి దోహదంచేస్తాయి. ఆయనలో వచ్చినమార్పు ఎటువంటిదన్నది యిప్పటికీ అర్థంకావడంలేదాయనకు! యువతరాన్ని ప్రోత్సహిస్తూ ఒక 'పెద్ద' గా 'మార్గదర్శకుడు' గా వుండగలిగితే మహోన్నతుడు అనిపించుకునేవాడు. ఎంతసేపూ ఎవరోఒకరి మీద కక్షతో తననుతాను పాడుచేసుకుంటున్నాడు! ఏంచేస్తాం!!

అవసరానికి అప్పులమ్మ అయినా ఒకటే అప్పురస అయినా ఒకటే అన్న మీసూక్తి చదివి "అదికేవలం కక్కుర్తికి చెందిన పశుత్వం" అంటున్నాడు నామిత్రుడు. మీ జవాబు?

కక్కుర్తి,పశుత్వం కాకపోతే పప్పూ అన్నం కలుపుకుని తింటామా అక్కడ, మంచినీళ్ళుపోసి మర్దిస్తూ! ఏం మనిషండి మీ ఫ్రెండు!!

ఆడపాఠకుల్ని పెంచుకోవడానికి మీ కట్‌డ్రాయరు కొత్తలు యివ్వకూడదూ పత్రికల్లో? న్యూవేవ్‌గా వుంటుంది?

మగవాడికి బ్లౌజు కొత్తలమీదున్నంత మోజు ఆడదానికి కట్‌డ్రాయర్ల మీదుండదు. మొన్న తుఫాన్ యాత్రలో ఓ గమ్మత్తు జరిగింది బస్సుదిగి విషా చేసుకుందుకు వెనకాల వస్తున్న కాళీ కారు ఆక్రమించుకున్నాం నేనూ రావుగోపాలరావూ మోహన్‌బాబూ. విషా సంగతి దేవుడెరుగు ముందు కడుపుబ్బుకొస్తోంది అన్నారిద్దరూ. ఓ తూము దగ్గర నీళ్ళున్నచోట కారాపి ఫాంటులు తీసి తూముమీద పెట్టి కొత్త పొలాల్లోకి పోయారు. నేను ఆ ఫాంట్లు కార్లోపెట్టించి ఓరెండు ఫర్లాంగులు ముందుకు తోలుకుపోయాను కారు. వాళ్ళు తిరిగొచ్చి వాళ్ళ ఫాంటులకోసమూ నాకోసమూ నాకారు



పెళ్ళానికీ ఎత్తులుంటాయి. కొందరికి పుష్కలంగా వుంటాయికూడా. వచ్చిన చిక్కల్లా పాతమొగుడేకదా అన్న భావంతో వాటిని చక్కగా పొందిగ్గా డికరేట్ చేసుకోదు. భార్యలెలా వుంటే భర్తలు మరింతమోజు పడతారన్న పురాణ పాఠాలేవో చెప్పబోతోంది వాణిశ్రీ చిత్రకల్పనా వారి 'గోరంతదీపం' లో స్త్రీ ప్రేక్షకులకు. ముత్యాలముగ్గు తర్వాత యీ చిత్రం శ్రీధర్‌కు మరో ఫిలిప్!

కోసమూ వెతుక్కుంటున్నారు. ఈలోగా అటూ యిటూ పోతున్న బస్సుల్ని ఆపి నేను 'అరుగో సినిమా యాక్టర్లు' అని చూపించాను జనానికి. అర్ధనగ్నంగా సిగ్గుపడిపోతున్న ఆ యిద్దరి చుట్టూ చేరిపోయారు బస్సుల్లో వున్నజనం చాలామంది ఆడపిల్లలతో సహా. నేను కారు వెనక్కి తిప్పలేదు. పాపం ఆయిద్దరూ అలాగే చొక్కాలు క్రిందికి దిగలాక్కుంటూ జనం మధ్య నుంచి సిగ్గు సిగ్గుగా చక్కా వచ్చేశారు. "ఇంత మానభంగం మా జన్మలో ఎరగం బాబోయ్" అని గోలెత్తేశాడు రావుగోపాలరావు ఆ తర్వాత. బస్సులో ఆర్టిస్టు లందరికీ నవ్వలేక కడుపులు చెక్కలైపోయాయి. ఇంతకీ చెప్పొచ్చిన దేమిటంటే ఆ కట్‌డ్రాయర్లు ఏ చలనాన్నీ కలిగించలేదు ఏ ఆడపిల్లలోనూ—సిగ్గు సిగ్గుగా ముసి ముసి నవ్వులు నవ్వుకున్నారే తప్ప!

కాగడా పూర్తిగా చదివి పక్కన పెట్టిన తరువాత 'రొటీన్ బోరు' అనిపిస్తుంది. కాని రెండురోజులాగిన తర్వాత మళ్ళీ చదవాలనిపిస్తుంది. కారణం?

ఏదైనా అంతే. రోజూ అయితే బోరుగానే వుంటుంది. రెండురోజులు గేప్ యిస్తేనే పాతదికూడా కొత్తదిగా కొత్తరుచులు కులుకుతుంది!

మీ పత్రికనుకూడా ఓ వారపత్రికగా మార్చరాదూ, సర్క్యులేషన్ బాగా పెరుగుతుంది. హాయిగా బొజ్జకూడా పెరుగుతుంది?

బొజ్జలు పత్రికల్లోవచ్చే ఆదాయాలవల్ల పెరగవు, నాకున్న సర్క్యులేషన్ కంటె ఎక్కువ సర్క్యులేషనున్న పత్రిక ఏదీ లేదు. సినిమా పత్రికల సర్క్యులేషన్ ఎంతవచ్చినా ముప్ఫయ్‌వేలు దాటదు!

బూసం సర్వేశ్వరరావు—చల్లపల్లి

మీరు పాఠకులురాసే ప్రశ్నల్లో తప్పులు సవరించి మీ జవాబుకు అనుకూలంగా మార్చుకుంటారని నాఉద్దేశం.ఏమంటారు?

అప్పుడప్పుడు!

కందికట్ల ప్రభాకర్—నందిగామ

ఆడవాళ్ళు కొందరు తరచు పైట జారవిడుస్తూ వుంటారు. తమ పరువాలను దోచుకోమనా?

కవిపించిన వాళ్ళందరికీ యిచ్చెయ్యడానికి అవేమి రాలిపోయిన వెలక్కాయలుకావు. నీరుపల్లానికి పాకినట్టు పైట అన్నది ఎత్తులమీంచి జారుతుండడం సర్వసహజం!

కొత్తతారల రాకవల్ల పరిశ్రమ అభివృద్ధి చెందుతోందా, లేదా ....?

ఎంతోకొంత సుఖపడుతోంది! ఎంతమందొచ్చినా కొరతగానే వుంటోంది నిర్మాతలసంఖ్య పెరుగుతోంది గనుక!

ఎ. ఫక్రుద్దీన్—నంద్యాల

నటి జయప్రదమీద మీ అభిప్రాయం?

చిన్నపిల్ల. పెద్ద పొజిషన్!

నటి దీపను పెళ్ళిచేసుకోవాలనివుంది. నా కోరిక నెరవేరుతుందా?

అంతకంటె పసెంతల పెష్స్తాక్ వుంది మీ వూళ్ళో. మీకోరిక అక్కడే తీర్చుకోవడం ఆరోగ్యానికి మంచిది!

మాఇంటిముందు ఒక వైపు ఇన్‌స్టిట్యూట్ వుంది. ఒక అమ్మాయి వైపు నేర్చుకుందుకు వస్తూవుంటుంది. నన్నుచూసి ఆమె, ఆమెనుచూసి నేనూ చిన్నగా నవ్వుకుంటాం పెద్దగా పరిచయం లేకపోయినా. ఎలా ప్రొసీడ్ అవమంటారు?

అది మీయింట్లోవుండే జనాభామీద ఆధారపడి వుంటుంది. ఎవరూ లేనప్పుడాపిల్లను కూర్చోపెట్టి సభ్యతగా ప్రవర్తిస్తూ కాఫీయిచ్చి పంపిస్తే అపవిత్రంగా ఫీలయే ఆడపిల్లల్లేరు యీ రోజుల్లో. పరిచయం పెంచుకున్నాక ప్రశస్తంగా చెప్పెయ్యొచ్చు మీ కోరిక. భాషతోనూ హ్యూమరుతోనూ సాధించుకోవలసిన విషయాలివి. దీనికి ఒక స్కూలంటూలేదు నేర్పడానికి!

ఒప్పుకున్నదానితో సుఖానికీ రేప్‌లో సుఖానికీ తేడా?

రెండోది నేనెప్పుడూ చెయ్యలేదు. అంత ఖర్మకూడా కాలేదు!

బి జయప్రకాష్—గద్వాల

నాకు ఒక అమ్మాయి తెలుసు. ఆ అమ్మాయిని ప్రతిరోజూ చూడాలనిపిస్తుంది. ఎందువల్లనంటారు?

అమ్మాయి బాగుండి వుంటుంది. మీకు కావాలనిపించి ఉంటుంది. ఒదల్లేనంత గుండె బాధేదో పుట్టేసి వుంటుంది. మీకున్నభావం ఆమెకు కూడా వుంటే బస్సు మిస్సవరు. నా ఆశీస్సులు!

గడుసుపిల్లోడులో జమునను చూసినప్పుడు మీకు కలిగిన మనోభావాన్ని వివరించగలరా?

(తరువాయి 11 వ పేజీలో)

ఎన్నెన్నో విషాద గాథలు విన్నాం కళాకారుల పర్యటనలో. అందులో మచ్చుకు కొన్ని....

శవం చేతి పక్కన కాగడా పత్రిక

దివిసీమలో అవనిగడ్డనుంచి ఒక కాలవగట్టున అతిసన్నటి చెడిపోయిన బాటలో అతి జాగ్రత్తగా నడుపుతున్నాడు డ్రైవరు కళాకారులు ప్రయాణం చేస్తున్న బస్సును. కాలవకు యీవైపునా ఆవైపునా అయిదారు మైళ్ళ దూరం అంగుళంనేల ఖాళీ లేకుండా శవాల్ని దహనం చేసిన ప్రాంతమే. అదేవిధంగా అల్లంత దూరంలో మరో అయిదారు మైళ్ళ ప్రాంతం కనిపిస్తుంది దహనాలకు చెందిన అవశేషాలతో. కళాకారులు కొందరు యిటూ కొందరు అటూ చూస్తున్నారు సంభ్రమాశ్చర్యాలతో అడుగడుగునా నొచ్చుకుంటూ.

ప్రయాణం సాగిస్తున్న బస్సులోంచి అరిచాడు 'వెండితెర' శాండిల్య "శర్మగారూ! కాగడా" అంటూ. శాండిల్య చూపించినవేపు అందరూ దృష్టి సారించారు. ఒక శవం పూర్తిగా దహనం కాలేదు. సగం సగం కాలిన ఓకాలూ సగం సగం కాలిన ఓచెయ్యీ అలాగే వుండిపోయాయి కట్టెల్లా. సగం కాలిన ఆ చేతి దగ్గర సగం సగం కాలిన కాగడా పత్రిక కాలూకు అవశేషాలు పడివున్నాయి. ఆశ్చర్య పోయారు అందరూ. "కాగడా శర్మగారికి ఓపాఠకుడు పోయాడు" అన్నాడు కృష్ణంరాజు. "ఎంత లోపల్లో పలి ప్రాంతాలకు చొచ్చుకుపోయావయ్యా బాబూ" అన్నాడు మరోవటుడు. మృతులందరితోబాటుగా ఆ పాఠకుడి ఆత్మ శాంతికి ప్రత్యేకంగా ప్రార్థించాడు శర్మ ఒకటి

భరాటాలు

(3 వ పేజీ తరువాయి)

పోయినా పరువు కాపాడుకోవలసిన సమయమిది' అంటున్నారు మరికొందరు. ఈ వ్యాఖ్యల్లో నిజం ఎంతుందో మనకు తెలియదుగాని ఏరూపంగా ఎవరిది తెచ్చి యిచ్చినా ప్రజలాశించేది యీ అగ్రనటుల మంచి కొన్ని లక్షలు. అది జరుగుతుంది, జరుగుతోంది. అంతవరకూ సందేహంలేదు. బ్లాక్‌మనీ సంపాదించే వాళ్ళకి దాన్ని 'తెలుపు' యెలా చేసుకోవాలో బాగా తెలుసు. కాని 'తెలుపు' చేసుకుందుకు అవకాశంలేని పరిస్థితులు ఏర్పడ్డప్పుడు తిరుపతి దేవుడి హుండీ' లోనో ప్రజలకు చెందిన ట్రాజడీల్లోనో 'పబ్లిక్ నుంచి సేకరించిన వసూళ్ళు' పేరుతో పారెయ్యక తప్పదు. అయినా యీ బ్లాక్ మనీ వార్తలూ గత్యంతరంలేని పరిస్థితులవార్తలూ చటుక్కున నమ్మదగ్గవి కావు!



ప్రశస్తమైన వెనకలూ ముందులూవున్న ఆడది ఎటుపడుకున్నా ఒకటే రసికతలెరిగిన పురుషపుంగవుడికి. వెనక నుంచి ముందలు ఆక్రమించకోవడంలో వుండే యిరుకుల సుఖం, డైరెక్ట్ ఎటాక్‌లో అంతగా లభించదన్న కాగడా సిద్ధాంతంతో రావుగోపాలరావు పూర్తిగా ఏకీభవించాడన్నది తెలుస్తుంది ఆ ఉపక్రమణ చూస్తే! 'గోరంతదీపం'లో చూడచ్చు ప్రేక్షకులు హలం నలుగుతుందా పరువు నలుగుతుందా అన్న మీమాంసకు జవాబు!

వింతలు విడ్డూరాలు

రెండు కన్నీటి బిందువులు కళ్ళలో విందగా. సగం సగం దహనమైన దేహాలు ఎన్నో ఎన్నెన్నో వున్నాయి యింకా అక్కడక్కడ. ప్రభుత్వం మరోసారి గమనించాలి!

గోపువారి పాలెంలో తటస్థపడ్డ ఇద్దరు చెప్పిన విషాద గాథలు.


గుడిసెల్మీద ఆకులు ఎగిరి పోతున్నాయి. లోపలకు నీరు చేరింది. మరో సురక్షిత ప్రాంతానికి పారిపోదామంటే బయట మరింత ప్రచండవాయువు. చివరికి బయట పడక తప్పలేదు తల్లీ తండ్రి ఇద్దరు బిడ్డలు. తండ్రి ఒకబిడ్డనూ తల్లి ఒక బిడ్డనూ ఎత్తుకున్నారు. ఇద్దరూ చెయ్యీ చెయ్యీ గట్టిగా పట్టుకున్నారు. పాకలోంచి బయటకు వచ్చారోలేదో పాక కుప్పలా కూలిపోయింది. పరస్పరం చేతులు గట్టిగా పట్టుకుని అక్కడకు అర ఫర్లాంగు దూరంలో వున్న ఒక ఆలయం వైపు నడుస్తున్నారు. వున్నట్టుండి ఒక్క తోపు తోసింది ప్రచండవాయువు. తల్లి చేతిలో వున్న బిడ్డ ఎగిరి పోయింది. పట్టుకుందుకు ప్రయత్నించిన తండ్రి కౌగిల్లో బిడ్డకూడా జారిపోయింది. నేలమీద ఆలా కళ్ళముందే దొర్లిదొర్లి పోతూ ఆ బిడ్డలు చివరికి మరోసారి వాయువు వూపుకు ఆకాశంలోకి ఎగిరారు. అంతవరకే చూశారు తల్లీ తండ్రీ. పరుగెత్తబోయి క్రిందపడ్డ తల్లి పడిపోయిన ఒక చెట్టు కొమ్మను గట్టిగా పట్టుకుంది బావురు మంటూ. ప్రచండ వాయువు కాళ్ళను తడబడజేస్తుంటే భర్త జాగ్రత్తగా భార్యదగ్గరకు వచ్చాడు. లేవదీసి గాలికి అడ్డుగా పడివున్న ఒక పెద్ద మానుమాటుకు నడిపించాడు గట్టిగా కౌగలించుకుని. నడిపించాడేగాని ఆతల్లి మరి వూపిరి పీల్చలేదు. "కళ్ళముందు పెళ్ళాన్నీ బిడ్డల్నీ రక్షించుకోలేక పోయాను."అంటూ బావురుమన్నాడు ఆదెయ్య.

ఇల్లు కూలిపోయింది. కూలిపోతుందని తేలిపోగానే తల్లీ తండ్రీ నలుగురు పిల్లలూ కాస్త దృఢంగా వున్న సమీపంలోని ఓ చిన్న బంగాళాకి దారితీశారు. అప్పటికే ఆబంగళాలో డబ్భయ్ మంది దాకా ఉన్నారు. యీ కుటుంబం లోపలకు చేరగానే తిరిగి తలుపులు బంధించారు వాళ్ళు. తలుపుల్లోంచి లోపలకు నీళ్ళు వస్తున్నాయి. అందరూ లేచి నిలబడ్డారు. తుఫాన్ వరద లోపలకు వస్తోంది అనుకున్నారు. ఏదో దారుణమైన హోరు వినబడింది. అంతకు ముందున్న ప్రచండ వాయువుకు చెందిన హోరును యీ కొత్త ధ్వని డామినేట్ చేసింది. క్షణకాలంలో బంధించబడ్డ తలుపులు ఛళ్ళున తెరుచుకున్నాయి. బ్రహ్మాండమైన కెరటం వచ్చి పడింది. అప్పటికి తండ్రి భుజాలమీద యిద్దరు బిడ్డలూ, వెంటిలేటర్ వూచలు పట్టుకున్న అతడి చేతులమీద మరో బిడ్డా వున్నారు. నాలుగోబిడ్డ తల్లిభుజంమీద వుంది. ఒక్క ఉదుటున లోపలకు దూకిన కెరటం ఏం జరుగుతోందన్న వూహకు కూడా అవకాశమివ్వకుండా అందర్నీ ఛరున లాక్కుపోయింది వచ్చినంత వేగంగానూ బయటకు. తండ్రి భుజాలమీద బిడ్డలూ, వూచలు పట్టుకున్న చేతులమీద బిడ్డాకూడా గంగలో కలిసిపోయారు. వూచలు గట్టిగా పట్టుకున్న కారణంగా అతడొక్కడే మిగిలాడక్కడ. చిత్రమేమిటంటే ఆ వెనువెంటనే వచ్చిన మరో మృత్యు కెరటంతోబాటు బయటకు కొట్టుకుపోయిన బాడీలన్నీ మళ్ళీ లోపలకు వచ్చాయి! కెరటంతోబాటుగానే తిరిగి బయటకు పోయాయి! ఈ దృశ్యాన్ని చూస్తూనే వూచల్ని ఛేదించాడు, అక్కడున్న అద్దాన్ని గుప్పిడితో పగలగొట్టాడు. వెంటిలేటర్‌లోంచి క్రమంగా డాబాపైకి చేరాడు."కళ్ళముందు ఎగరేసుకు పోయింది పెద్ద భూతంలా వచ్చిపడ్డ ఆ కెరటం నా కుటుంబాన్ని. పడుకునేప్పుడు ఓ బిడ్డ యీపక్కనీ ఓబిడ్డ ఆ పక్కనీ కాళ్ళు మీదేసి పడుకునేవారు. తల్చుకుంటే గుండె తరుక్కు పోతోంది" అంటూ బావురుమన్నాడు—కలువకుదురు సుబ్బారావు.

"మీరందరూ వచ్చారు. పలకరిస్తున్నారు. ఏదోమాట్లాడుతున్నాం. అంతే. మీరు వెళ్ళిపోతే అలాకాస్త ఒరిగితే కళ్ళముందు ఏదీ కనిపించదు బాబూ" అంటూ వెక్కి వెక్కి ఏడ్చాడు సుబ్బారావు తమ్ముడు. అతడి కుటుంబమూ పిల్లలూ కూడా ఆడాబాయింట్లోంచే కొట్టుకుపోయారట!

బాధితులకు కళాకారులు ఒక్కొక్కరికి ఒకచీర ఒక దుప్పటి ఒకపంచెల చాపు రెండుగ్లాసులు రెండు కంచాలు ఒకలైటు ఉప్పు కారం చింతపండు వగైరా యిచ్చారు. సర్వస్వాన్నీ కోల్పోయిన ఒకతండ్రి బావురుమన్నాడు సహాయాన్ని స్వీకరించి బయటకువచ్చి చీర చూపిస్తూ, "ఇదికట్టుకునేదిలేదు. ఇదెందు

(తరువాయి 9 వ పేజీలో)



బస్సులో కూడాతీసుకుపోయిన 'తైరుసాద'మే పూర్ణాహారమైంది కళాకారులకు !



20 రోజుల తర్వాత కూడా సర్వత్రా తారసిల్లిన చిందరవందర దృశ్యాలు !



ఆమె కథ ! శ్రద్ధగా వింటున్నారు సత్యనారాయణా మోహన్‌బాబూ గోకిన రామారావూ !

శతఘ్నులు

అధికారం రాజకీయ వాదులకు మత్తు. ఎన్నడూ వూహించని డబ్బూ చుట్టూ చేరే వేలాది ప్రజల గుంపులూ సినిమా నటులకు మత్తు. ఎంత సంపాదించుకున్నా ఎంత అఖండమైన ఖ్యాతి గడించుకున్నా 'మత్తు' న్నది దేహంలో ప్రవేశించకుండా 'సర్వసామాన్యుడు'గా బ్రతికిన బ్రతుకుతున్న బల్‌రాజ్ సహానీ వంటి సినిమావాళ్ళు కూడా లేక పోలేదు. కనుక సినిమా వారి నందర్నీ కలిపి విందించడం అభిమతం కాదిక్కడ. ధర్మేంద్ర వంటి మదమెక్కిన మనుషులెందరో వున్నారన్నది చెప్పడమే యిక్కడ లక్ష్యం. ఇంట్లో వున్న ప్పటికంటె ప్రజల్లోకి వెళ్ళినప్పుడు మరింతగా వస్తుంది కొందరార్టిస్టులకు పూనకం. అమ్మవారి జాతర్లో తందనాలు తొక్కే వాళ్ళకంటె హీనంగా చిందులేస్తారు వీళ్ళు ఎంతెంతో ఆర్భాటం ప్రదర్శిస్తూ. అందుకు 'మందు' కూడా జతపడిందా, యిక అంతే సంగతులు. విశేషంగా గ్లామరున్న ఆర్టిస్టులు గనుక వాళ్ళు ఎంత అల్లరి చేసినా పబ్లిక్‌లో ఎంత అసభ్యంగా ప్రవర్తించినా పోలీసువాళ్ళు కూడా పట్టించుకోరు. ప్రొహిబిషన్ రోజుల్లో దార్లో ఒక జంక్షన్‌లో కారాపి అక్కడ కనిపించిన పోలీసుఆఫీసర్ని పిల్చి ఆఫీసరు చేతనే బాటిల్ తెప్పించుకో గలరు వీళ్ళు. గ్లామరూ ప్రభువుల్లో పలుకుబడీ కొంతమందిని రాక్షసుల్నిగా మారుస్తాయి. ఒకప్పుడు రేలంగి తన చింతామణికి బర్తుడే జరుపుకున్నాడు. రాత్రంతా పాటివాళ్ళతో 'మందు' పోయించి వీధంతా గలభా చేశాడు. తాగడం తప్పని కాదిక్కడ చెబుతున్నది. తాగి న్యూసెన్సు చెయ్యడం, అసభ్యంగా ప్రవర్తించడం మాత్రమే హేయం. ఇవే వాక్యాలు అప్పట్లో కాగడాలో దొర్లేసరికి శర్మమీద విరుచుకుపడ్డాడు రేలంగి. ఇప్పుడూ వున్నారు రేలంగి వంటి వాళ్ళు కొందరు.

తుఫాన్ నిధులకుగాను బొంబాయి వీధుల్లో వూరేగారు మొన్న హిందీ ఆర్టిస్టులు. లక్షలాది జనం విరగబడ్డారు అభిమాన తారల్ని చూడ్డం కోసం. ప్రభువులు కూడా వీరివెంట నడిచారు. ఆర్టిస్టులకు ప్రజల్లో ఎంత పలుకుబడి వుందో ప్రత్యక్షంగా నిరూపించారు ముఖ్యమంత్రి పాటిల్‌కి. ధర్మేంద్ర 'త్రూ ఔట్' మందు కొడుతూనే వున్నాడు ట్రక్కులో. వూరేగింపు పూర్తయే సరికి అది పూర్తిగా తలకు ఎక్కింది. అంతకు ముందు తనగురించీ తనతో సంబంధమున్న హేమామాలిని గురించీవ్యాఖ్యానం చేసిన జర్నలిస్టుల్ని దృష్టిలోకి తెచ్చుకున్నాడు. అందులో ఒకామె ఆడ జర్నలిస్టు. మందు మత్తులో బూతులు తిడుతూ తెగతరిమాడు ప్రాణరక్షణ కోసం ఆ పిల్ల పరుగులు పెడుతుంటే, ఒక క్షణంలో ఆ పిల్ల ఓ పోలీసు లారీలోకిదూరి ప్రాణరక్షణకు ప్రయత్నిస్తే పోలీసు వాళ్ళు క్రిందకు తోసి పారేశారు. మొత్తంమీద పేరుపొందిన స్మగ్లర్ [illegible]మస్తాన్ [illegible] ఒక తను మధ్యలో నిలబడి ఆమెకు పారిపోవడానికి అవకాశం కల్పించాడు. తాగితాగి నించోలేక తూలుతూ, తూలిపోయి నిలబడుతూ, రక్తం రుచిమరిగిన పెద్దపులిలా ప్రవర్తిస్తున్న ధర్మేంద్రకు ఎదురుగా మరో 'బలిపశువు' దొరికింది. బ్లిట్జ్ పత్రిక సినిమా విలేఖరిని ట్రక్కుచాటుకు లాక్కుపోయి చంపడం మినహా చిత్రవధ చేశాడు చెంచాగాళ్ళ సాయంతో. విడిపించబోయిన దర్శకుడు బాసు భట్టాచార్యను కూడా గట్టిగా గాయపరిచాడు. దిలీప్‌కుమార్ అడుగడుగునా ప్రయత్నిస్తూనే వున్నాడు ధర్మేంద్రను అదుపులో పెట్టడానికి. ఎట్టకేలకు ఆతణ్ణీ అతడి బేలన్స్ బాటిల్సునూ ఓ కార్లో పారేసి తోలుకు పొమ్మన్నాడు డ్రైవర్ని !

ఇదీ ఆంధ్ర దేశంలోని తుఫాన్ బాధితులకు బొంబాయి సినిమావాళ్ళు సహకరించిన విధానం !

ఆడ జర్నలిస్టు (దేవి) అంతకు ముందొకసారి తనను ధర్మేంద్ర తాలూకు నరేంద్ర అనేవాడు కొట్టినట్టుగా చెబుతోంది. యీ నరేంద్ర తన ధర్మేంద్ర కోసం అవసరమైతే పదేళ్ళు జైలుకైనా పోతాడాట! ధర్మేంద్ర చేతుల్లో హతశేషుడుగా మిగిలిన కృష్ణ (బ్లిట్జ్ ప్రతినిధి) డాక్టర్ సర్టిఫికెట్‌తో తక్షణం పోలీస్ కంప్లెయింట్ యిచ్చాడు. తగిన చర్యలు (ధర్మేంద్రమీద) తీసుకుంటున్నట్టుగా ముఖ్యమంత్రి పాటిల్ 'బ్లిట్జ్' పత్రికకు హామీ యిచ్చారు. వెంటనే ధర్మేంద్రను అరెస్టు చెయ్యడంకూడా జరిగింది. రేపు శిక్ష పడక తప్పదు. లేకపోతే వూరుకుంటుందా బ్లిట్జ్ ? రోగం కుదిరింది ధర్మేంద్రకు. తగిన పత్రికతో పెట్టుకున్నాడు తనను తను చెప్పుచేసుకుందుకు! రాగాపోగా బొంబాయి తారల పరువు మట్టిలో కలిసింది!

తెలుగు తారల సంఘసభ్యులు హైదరాబాద్ పురవీధుల్లో వసూళ్ళు చేశారు. మరికొందరు నాటకాలు ఆడుతున్నారు. వీరితోబాటు జర్నలిస్టులూ తిరుగుతున్నారు. ఈ జర్నలిస్టులుకూడా ఎప్పుడో ఒకప్పుడు ఏదో రాసే వుంటారు ఆర్టిస్టులమీద. సమన్వయించుకుందుకూ, సరదాగా బ్రతకడానికీ ఒక సంస్కారం కావాలి. అది పూర్తిగా వుంది తెలుగు కళాకారుల్లో, ఎక్కడో ఒకరూ అరా హీనుల్ని మినహాయిస్తే. అందుకు మనవాళ్ళని మనం అభినందించుకోక తప్పదు !

సీజరు యిక లేరు

"బాబు" చిత్ర నిర్మాత, లక్ష్మి గ్రాఫిక్స్ అఫ్‌సెట్ ప్రెస్ అధినేత శ్రీ సీజర్ 19 వ తేదీని ఢిల్లీలో ఆకస్మిక హృద్రోగంతో మరణించారు. కాగా ప్రెస్ మూసి వెయ్యవలసి వచ్చినందున కాగడా విడుదల మరో రెండు రోజులు ఆలస్యమయింది. మిత్రులు శ్రీ సీజర్ కుటుంబానికి మా హృదయ పూర్వకమైన సానుభూతిని తెలుపుతూ ఆయన ఆత్మశాంతికి దైవాన్ని ప్రార్థిస్తున్నాము.


[illegible]గడా, కిష్కిం[illegible]

వింతలు విడ్డూరాలు

(7 వ పేజీ తరువాయి)

కింకబాబూ" అన్నాడు ఏడుస్తూ. ఏడుస్తున్నాడేగాని కళ్ళంట నీళ్ళులేవు. ఇదొక కొత్త తరహా దుఃఖం. గుండెలు కుళ్ళిపోతున్నాయి. కాని కళ్ళల్లో నీళ్ళు ఎండిపోయాయి. ఎవర్ని చూసినా యింతే.

కాగసాశర్మ దేవిద్ అనే ఒక తణ్ణి పలకరించాడు. "ఎంతోమంది వస్తున్నారు. దయతో ఎన్నెన్నో యిస్తున్నారు. ఇవి కాదు మాక్కావలసింది. వచ్చినవాళ్ళు పదేసి రూపాయలిచ్చి పోతే సంతోషిస్తాం. ఈ బ్రతుకులకు సారాతప్పితే బట్టలు కాదండి కావలసింది" అన్నాడు అతడు. అతడి కుటుంబంలో పెళ్ళాం పిల్లలూ అందరూపోగా ముసలి అత్తగారు మిగిలిందట. సారాపోసి బ్రతికిస్తున్నాడట ఆమెను. సారాకూడా రేటు పెరిగిపోయిందిట!



విజయవాడ పత్రికలవారి సమావేశంలో మరికొన్ని విరాళాలు ప్రకటించారు !



బాధితులకు సహాయమందిస్తున్న మురళీమోహన్ ప్రభ వగైరా



మరికొన్ని విషాధ గాధలు : విషణ్ణవదనాలతో వింటున్నారు కళాకారులు !

వార్తలు వ్యాఖ్యలు

రామకృష్ణులు షూటింగ్ వాయిదా

శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ (జగపతి) ప్రముఖ హీరోలు అక్కినేని నందమూరిలతో తీస్తున్న 'రామకృష్ణులు' షూటింగు తుఫాన్ నిధులకు చెందిన నాటకాలు కారణంగా తాత్కాలికంగా వాయిదా పడింది. జనవరిలో షూటింగు ప్రారంభమౌతుంది. ఇద్దరూకలిసి నటించడం అన్నది కొత్తగా కొత్తకాకపోయినా జగపతిలో నటించడమన్నదీ అందునా శ్రీ రాజేంద్రప్రసాద్ ఆంతస్తులో నటించడమన్నదీ చెప్పుకోదగ్గ విశేషం. ఇంతవరకూ తెలుగులో యింత ఖర్చయే చిత్రం ఏదీలేదనికూడా తెలుస్తోంది. శ్రీ రాజేంద్రప్రసాద్ ఒక్కరిదే భారీచెయ్యి. అందునా యిద్దరు ప్రముఖహీరోలు. యిద్దరు గ్లామర్ తారలు (జయసుధ జయప్రద). ఇక చెప్పాలా ఆచిత్రానికి ఎంతఖర్చు జరుగుతుందన్నది! శ్రీ ప్రసాద్ ప్రయత్నం అఖండవిజయాన్ని సాధిస్తే తెలుగులో కూడా మరింత భారీ తారాగణంతో వరస భారీ చిత్రాలు ప్రారంభమౌతాయి!

శ్రీధర్‌కు చిరాకువచ్చింది!

ఉన్నట్టుండి ఓరోజున హీరో శ్రీధర్ మహ చిరాగ్గా ఫోన్ చేశాడు కాగడాశర్మకు. చిరాకు శర్మమీద కాదు. తారల సంఘం మీద. శ్రీధర్ కళాకారుల సంఘం ద్వారా 2001 రూపాయలు విరాళం యిచ్చాడు తుఫాన్ బాధితులకోసం. కొన్నిపత్రికల్లో 500గా వార్తలు వచ్చాయి. ఈపొరబాటు పత్రికలది కూడాకాదు. విజయవాడ ప్రెస్ కాన్ఫరెన్సులో శ్రీ ప్రభాకరరెడ్డి ఎవరెంత విరాళం యిచ్చిందీ వివరించారు. ఆ వివరణలో ఆయన 2001, జయలక్ష్మి 500 అంటూండగా ఒకజర్నలిష్టు 'శ్రీధర్ ఎంతిచ్చారు?' అనిప్రశ్నించారు. జయలక్ష్మి విషయం అడుగుతున్నారనుకుని శ్రీ రెడ్డి '500' అన్నారు. పత్రికలవారు కొందరు కన్‌ఫ్యూజ్ అయారు శ్రీధర్ 500 అనుకుని. 'శ్రీరెడ్డిగారి తప్పులేదు, కాస్త కన్‌ఫ్యూజన్ జరిగింది'అని వివరించాడుకాగడాశర్మ. అందుమీద శ్రీధర్ మరికొన్ని కంప్లెయింట్లు చేశారు. అసోసియేషన్ సభ్యత్వానికిగాను ఆయన 500 యిచ్చారట. ఇంతవరకూ రశీదులేదట! (జమున ఉపాధ్యక్షురాలుగా వుండగా ఆమెకు యిచ్చారు శ్రీధర్. ఆమె యిప్పటికీ అప్పైకం అసోసియేషన్ వారికి అందించలేదు) "అదంతా నాకెందుకు? ఎవరు ఎప్పుడు పదవిలో వుండి తర్వాతపోతే నాకేమి? నాకు రశీదు రావాలిగా?" అంటారు శ్రీధర్. ఇది ఒక ఆర్గుమెంటేమరి! తనవద్ద 2001 రూపాయలు విరాళంగా తీసుకున్న సంఘం తుఫాన్ ప్రాంతాల పర్యటనకు తనను పిలవలేదనీ, కనీసం చెప్పలేదనీ బాధపడ్డారు శ్రీధర్. అంతేకాదు, నాగయ్యగారి శిలావిగ్రహా విష్కరణ సందర్భంగా తను 500 యిచ్చాననీ, అప్పుడుకూడా ఆ ఆవిష్కరణ ఉత్సవానికి తనను ఆహ్వానించలేదనీ ఆరోపించారు శ్రీధర్.

ఆర్టిస్టుల సంఘం అందులోని శ్రీధర్ వంటి సభ్యులకు యిలాటి అపోహలూ బాధలూ కలిగేలా వ్యవహరించకూడదు. ముందుముందైనా జాగ్రత్తపడాలి సంఘం!

ఇప్పుడుకదా నరసింహరాజు హీరో!

ఉన్నట్టుండి నరసింహరాజు టాప్ హీరో అయిపోయాడు. తుఫాన్ బాధితులకు తమ అంతస్తుమబట్టి పెద్ద విరాళం యివ్వకుండా ప్రజల్లో వసూళ్ళకు బయలు దేరిన ఆగ్రనటుల్ని గట్టిగా చివాట్లుపెట్టాడు! ఎంతధైర్యం!

అలాగే కళాకారులందర్నీ సమన్వయపరచటం క్రమశిక్షణతో నడపడం చేతగాని ఆర్టిస్టులసంఘం తాలూకు సారధులంతా రాజీనామాలు చెయ్యాలని కూడా సూచించారు! ఎంతసాహసం!

ధైర్యం సాహసం శ్రీరామరక్ష యీ యువతరం హీరోలకు. నంగి నంగిగా భయం భయంగా ఓమూలకూర్చుని తన పని తాను చేసుకుపోయేవాడు ఎప్పుడూ మూలపడేవుంటాడు. సంచలనమైన వార్తల్లో వుండడానికి చాలామందికి గట్స్ వుండవు. వున్న పొజిషన్‌కూడా నాశనమైపోతుందన్న భయం పీడిస్తుంది. కాని అది నిజంకాదు. సృష్టించే సంచలనంలో 'నిజం' వున్ననాడు 'హీరో'గా తలదాలుస్తుంది పరిశ్రమకూడా! పెద్దవాళ్ళని ఎదిరించడం మాటలుకాదు. ఎదిరించడానికి గట్స్‌లేని వాళ్ళంతా నరసింహరాజును నెత్తిమీద పెట్టుకుంటారిప్పుడు— ఆంధ్రా యాజిటేషన్‌లో తనవెనుకవున్న ప్రజా బలగాన్ని చూపించి భయపెట్టి చిట్టచివరికి సమర్థుడైన మహానటుడుగా నిలబడిపోగలిగిన రావుగోపాలరావులా! విజయోస్తు రాజా!!

కళాకారులపేరు శాశ్వతంగా నిలవాలి

తుఫాన్ బాధితులకు స్వయంగా సహకరించడానికి పోతున్న కళాకారుల బస్సులో కృష్ణ ఒకచక్కని సూచన చేశాడు. ఆ సూచన అమల్లోకివస్తే దాన్ని తన భుజస్కంధాలమీద నిలుపుకుని ఉచితంగా శ్రమపడి నిర్వహిస్తానన్నారు నిర్మాత రాఘవ.



ఏకొండ కోనల్లో ఏ నిర్జన ప్రాంతాల్లో కనిపిస్తారిలాటి తెల్లచీరా రంగుబ్లౌజూ తొక్కున్న పెళపెళ్ళాడే పచ్చి పడుచుపిల్లలు? ఉద్రేకం అదుపులో పెట్టుకోలేని రాక్షసుడెవడైనా 'పడుచు వాసన' పసిగట్టాడా మరొక దివిసీమ కాదా ఆబ్రతుకు! చిందరవందరై గాలికెగిరే చీరముక్కలు తప్పితే పిల్ల కనిపిస్తుందా ఆతర్వాత! శ్రీప్రియకు చెందిన యీవింత ఘట్టమేమిటో 'పట్నవాసం'లో చూద్దాం!

కళాకారుల సంఘం ఒక కమర్షియల్ చిత్రం పెద్ద ఎత్తున తియ్యాలి. అందులో అవసరమైన తారాగణం అందరూ 'ఫ్రీ'గా నటించాలి. సాంకేతిక నిపుణులుకూడా 'ఫ్రీ'గా పనిచెయ్యాలి. స్టూడియోలవాళ్ళు 'ఉచితం'గా సహకరించాలి. చిట్టచివరికి 'కొడాక్ ఫిలిం' వాళ్ళుకూడా తుఫాన్ బాధితుల విరాళంగా ఫిలిం యివ్వాలి. ఇవన్నీ సాధించిన తర్వాత మూడుమాసాల్లో ఆ చిత్రం పూర్తి అవాలి. ఆ చిత్రంమీద వచ్చిన ఆదాయాన్ని (ఎవరి పెట్టుబడీ లేదుగా) బాధితులకు నిధిగా సమర్పించాలి. (కనీసం నలభై యాభై లక్షలు వస్తుందని అంచనా) బస్సులో వచ్చిన ఆలోచన అంతటితోఆగిపోకుండా కళాకారుల సంఘంయీ సూచనను ఆచరణలో పెడితే, అందుకు శ్రీరాఘవ పూనుకోగలిగితే, ఆనలభై యాభై లక్షలతోనూ సముద్ర తీరప్రాంతాల్లో ప్రళయాలకుగురయే ప్రజలకు నాలుగైదు చోట్ల బ్రహ్మాండమైన పక్కా భవనాలను నిర్మించవచ్చు 'తారల సంఘం' పేరుతో. కనీసం ఒకటిరెండు శతాబ్దాలపాటు ఆయా తీరప్రాంతాల భవనాలు 'రక్షణ భవనాలు'గా తెలుగు తారల ఉదాత్తతకు నిదర్శనంగా నిలబడిపోతాయి.

షూటా - మంత్రీ

(4 వ పేజీ తరువాయి)

ఒక హిందువుని చావబాదుతూంటాడు. అది చూసి టీచరు సహించలేక ఆ రౌడీని కోపంగా ఏదో అని హింసింపబడుతున్న హిందువును వొదిలెయ్యమంటాడు. ఆరౌడీ ఆ వూరికే పెద్దరౌడీ. వాడికి కండబలమే కాదు, వెనక బోలెడు బలగముంది! అంతేగాక వాడినెదిరించి ఆ ఊళ్లో బ్రతికినవాడెవడూలేడు. ఎదిరించిన టీచరును మింగేసేట్టు చూస్తాడు రౌడీ. నన్నే ఎదిరిస్తావా? అన్నట్టు బాకు తీస్తాడు. వీధిలో అందరూ అప్పటికేమూగి జరుగుతున్నది చూసి యివాల్టితో మేష్టారుపని ఆఖరు అనుకుంటారు. రౌడీ మాట లేకుండా టీచరునే చూస్తూంటాడు. చేతిలో బాకు మెరుస్తూ అతని పిడికిలిలో నలుగుతూంటుంది. టీచరు కొంత భయంగా, కొంత నిబ్బరంగా రౌడీనే చూస్తుంటాడు. ఇక టీచరుపని సరే అనుకుంటాం మనంకూడా. అంతలో ఆ టీచరు స్నేహితుడు హిందువు అదంతా చూసి చూసి యిక లాభం లేదని ఓ బాణా కర్ర పట్టుకుని నిల్చుంటాడు. అంతే! అంతలో అక్కడున్న యిళ్ళలోని వారంతా తలోకర్రా, కత్తీ పటుకుని ముందుకు రెండడుగులేసి నిల్చుంటారు! ఎప్పుడైతే అందరూ తలోకర్రా పట్టుకుని కనిపించారో అంతరౌడీ పీరుకారి తోకముడిచేసి వణుకుతున్న చేతిలోని బాకు పారేసి పారిపోతాడు. ఆ తరువాత ఆ రౌడీ ఇంకోరకంగా కక్ష తీర్చుకున్నట్టు చూపిస్తారనుకోండి. అది మనకెందుకు? మనం చెప్పుకునేది మాత్రం ఆ సన్నివేశం గురించి మాత్రమే. అలా ఆ వీధిలో వారంతా అంతకట్టుడిగా ఉండడాన్నేకదా అంత పెద్దరౌడీ తోకముడిచేశాడు? అదే మన నిత్యజీవితంలో అయితే ప్రక్కవాడింట్లో హత్యలు జరుగుతున్నా మనకేమీ పట్టనట్టు, చూసికూడా ఊరుకుంటాం. నిజజీవితంలో మనలో యూనిటీ తక్కువ! రోడ్డుమీద ఎన్నో ఘోరాలు జరుగుతున్నా మనకెందుకొచ్చింది అన్నట్టుగా వెళ్ళిపోతాం తప్ప కలుగజేసుకోం!

—కె. పురుషోత్తం పాలకోల్

ఎడిటర్స్ మెయిల్

(6 వ పేజీ తరువాయి)

ఆమె మీద నా మనోభావం నాకుంది. అందుకోసం సినిమాలే చూడనక్కర్లేదు. నా మనోభావం ఆమెకు చెప్పే అవకాశం రాదు. రప్పించుకోవాలన్న కాంక్షలేదు జమునకంటె సువిశాల సౌష్టవాంగి మా మంజుల. తూకంలో మాత్రం అందులో సగం!!

1978 లో మీరు ఏం కోరుకుంటారు?

మరింతగా నా పాఠకుల అభిమానుల ఆదరాభిమానాలు. మా మంజులకు ఓ సంవత్సరం తక్కువ వయస్సు!

షేదో—జగిత్యాల

రెగ్యులర్‌గా కాగడా చదివే ఒక అమ్మాయి కన్నుగీటి పిలుస్తోంది. ఆమె ఇల్లాలు. నేను బ్రహ్మచారిని. ఏం చెయ్యమంటారు?

బరితెగించిన బజారు సరుకైతే తప్ప ఆడపిల్ల తనంత తానుగా కన్ను కొట్టదు. కాగా ఆమె ఇల్లాలు అయుండదు. మీరు బ్రహ్మచర్యాన్ని శుభ్రంగా ఒదిలేసుకోవచ్చు.

బి. వి. జగేశ్వర్రావు—కొత్తపల్లి

ఒక ఇంటర్వ్యూలో కాగడా పత్రికమీద మీ అభిప్రాయమేమిటని అక్కినేనిని ప్రశ్నిస్తే నావంటి వాళ్ళని తిడితేనే గదా అలాటి పత్రికలు నడుస్తాయి? అన్నారు. మీ కామెంట్?

ముక్కాలి పీటమీద కూర్చుని బలంబలంగా ఎదిగిన మొదళ్ళను అదోలా ఝాడించే మామంజుల నిండైన సోయగాలు చాలు రాసుకుందుకూ పత్రిక అమ్ముకుందుకూ! తీరి కూర్చుని ఆయన్ని తిట్టుకుంటే ఏమొస్తుంది ఆయనకు చెందిన కొందరి అభిమానుల్లో అపోహ తప్పితే!

పెమ్మరాజు రామకృష్ణ—ఉండి


మిమ్మల్ని నేనెంతో అభిమానిస్తున్నానన్న కారణంగా నా ఫ్రెండ్స్ నాపేరు చివర 'శర్మ' తగిలేస్తారు. ఏం చెయ్యమంటారు?

అంతకంటె చెయ్యగలిగిందేముంటుంది గనుక మగాణ్ణి మగాళ్ళు!

తుఫాన్ నిధికి విరాళమిస్తానంటే యిద్దరు పద్మశ్రీలు మీ యింటికి జోలె పట్టుకుని భిక్షకు వస్తారు. ఏమిస్తారు మీరు?

కాఫీ కూడా యివ్వను అలాటి సందర్భాల్లో. బాధితులకు విరాళమివ్వాలనుకుంటే నేనే స్వయంగా పోయ (మరోసారి) ఒకటి రెండు కుటుంబాలకు యిచ్చేసి వస్తాను. ఏవిషయంలోనైనా సరే మధ్యలో దళారీలంటే మంటనాకు!

తిరుపతిలో 'దసరాబుల్లోడు వేడుకల్లో' జరిగిన ఆభాసూ రసాభాసూ అందరికీ తెలుసు.



ఇటు తిరిగి నవ్వే దీప తీరు చూస్తే రంగనాథ్ ఒక్కడే అక్కడున్నాడనిపించడం లేదు. సమిష్టి వ్యవసాయం పెద్దసరదాగా మారిపోయిన రోజులివి. అక్కడింకెందరున్నారన్నదీ ఎందుకు నవ్వుతోందన్నదీ నవత ఆర్ట్స్ వారి 'పంతులమ్మ' లో తెలుస్తుంది! దీపలాటి పంతులమ్మల్లేక పోలేదు!

ఎప్పటికీ మరచిపోము ఆదే తిరుపతిలో ఆయిద్దరూ చెట్టాపట్టాలు వేసుకుని విధుల వసూళ్ళు చేస్తున్నారు. కామెంట్ ప్లీజ్!

తిరుపతికి సిగ్గులేదు!

జేబులో డబ్బున్నప్పుడు ఇంద్రబాగుంటుంది. కారణం నిర్వచించగలరా?

డబ్బుంటే ఏదైనా వస్తుంది. రాకపోయినా చింతవుండదు వస్తుందన్న భరోసా వుంటుందిగనుక!

ఆమెకథలో జయసుధ కొన్ని సీన్సులో నిద్రలేనట్టుగానూ కొన్నిషాట్స్‌లో మరీ నీరసంగానూ కనిపించింది. కారణం?

కడుపు బాగుండకపోయినా కలతగానే కనిపిస్తాయి ముఖాలు. నిద్రలేమి ఒక్కటే అందుకు కారణం కాబోదు!

ప్రేమలేఖలులో అనంతనాగ్ గుండెలమీద బొచ్చు భరించలేకపోయిన సెన్సారు ఆడ మెంబర్లు యమగోలలోని బూతుల్నీ, హీరోయిను పిర్రలమీద హీరోగారి చరుపుల్నీ ఎలాభరించారు?

తమకుకావాలన్నా తీర్చుకునే వయస్సు దాటిపోయింది గనుక: ఇలాటి ఘట్టాలుచూసి ఆనందించడం సహజం ఆ వయస్సుల్లో—బ్లూఫిలిమ్స్ చూసినట్టుగా!

గుంటూరులో సంజయ్‌గాంధీ శృంగార కాండమీద ఒక ఎంక్వైరీ కమీషన్‌వేసి, మిమ్మల్ని విచారణకు రమ్మంటే ఒప్పుకుంటారా?

జనతావాళ్ళకి పనిలేకపోతే నాకులేదనుకున్నారా? రెండుపత్రికలు నాలుగు సంచికలు తేవాలి నెలకు. అప్పుడుగాని మనకు మందుండదు. వాళ్ళకేం? యూరిన్‌తో సరిపెట్టుకుంటారు

కావాలని రెండోసారి మీరుచూసిన సినిమా ఏదైనా వుందా?

చంద్రలేఖ చూశాను ఓ యిరవై సార్లు. సర్కస్ సీన్సులో రాజకుమారిలో కనిపించిన ఆ ఫెళఫెళలు పదిహేనేళ్ళ తర్వాత మళ్ళీ మా మంజుల్లోనే కనిపించాయి! మళ్ళీరాలేదలాటి తార—మామూలు మనుషుల్లో వున్నారేతప్ప!

తుర్క్మాన్ గేట్ తోటలో వర్షపునీరు నిలిచిందని అందుకు చెందిన ఆఫీసర్ని సస్పెండ్ చేయించాట్ట సంజయ్‌గాంధీ. ఎన్నెన్ని దారుణాలు జరిగాయో చూశారా?

ఆడవాళ్ళ తోటల్లో అంతగా నిలవకూడదు మరి కుళ్ళు నీళ్ళు' ఎప్పటికప్పుడు అతిశుభ్రంగా క్లీన్ చేసుకునేదే అంత అందంగా వుంటుంది. అందగత్తెల 'తోటల'మీద అంతమువ్చటున్న మగాళ్ళు బహు అరుదు. అవసరం తీర్చుకుని అవతలికి పోతారే తప్ప ఆతోట గురించీ దొడ్డి గురించీ ఆలోచించేది ఎంతమంది చెప్పండి!

ధరమ్‌వీర్‌ను ఆదరించిన ప్రజలు 'దొరలు దొంగలు' ను ఆదరించలేకపోయారు. కారణం?

పరాయిదాన్లో వెరైటీ వుంటుంది!

కె. ఎస్. రావు—రాజోలు

పెళ్ళి కానుకలో నటించిన విజయకుమారి ఏంచేస్తున్నట్టు?

ఏడాదికో డ్రైవర్ని మారుస్తోంది తన పాత బండికి!

విజయకుమారి ముసలిదైపోయిందా? మరి ఎందుకు కనబడదు తెరమీద?

కొందరందగత్తెలకు బయటున్నంత డిమాండ్ ఫీల్డులో వుండదు. హీరోయిన్‌గా పనికిరాదిప్పుడు. కాని వీపు చూసి మతిపోయింది మొన్న ఒకచోట!

విజయకుమారి దేవిక వగైరాలంతా అయిపోయినట్టేనా?

దేవిక అడ్డదిడ్డంగా పెంచేసుకుంది. విజయకుమారి కాయశరీరం నాజూగ్గానూ బలంగానూ కూడా పెంచుకుంది ప్రౌఢత్వాన్ని!

తెలుగు సినిమా తారల సంఘం తుఫాన్ బాధితుల పర్యటనలో జయసుధ జయప్రదలు పాల్గొనలేదని తెలిసింది. ఎందువల్ల?

రామారావూ నాగేశ్వర్రావూ ఎంతకాలం ప్రముఖ స్థానాల్లో వుంటే అంతకాలమూ అక్కడే పడుంటారు ఏ హీరోయిన్లయినా! అలనాడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సంజీవరెడ్డిగారి చుట్టూ తెగ ప్రదక్షిణాలు చేసిన యీ హీరోలు ఏంచేశారట ఆయన పదవిపోయాక? అలాగే ఒకరోజు వీళ్ళకీ వస్తుంది—వాళ్ళకీ వస్తుంది!

ఇంతకీ తెలుగు తారల సంఘానికీ ప్రముఖ హీరోలకీ మరింత వైరుధ్యం పెరిగినట్టే గదా?

సేవా తత్పరతకూ స్వార్థానికీ ఎప్పుడూ పడదు!

ఎన్. టి. ఆర్, అక్కినేనీ ఒక జట్టుగా ప్రజల మధ్య జోలె పుచ్చుకుని వూరేగే బదులు అసోసియేషన్‌లో కలిసిపోయి దాని ట్రస్టుకే ఆ పదేసివేలూ యిచ్చేసి వాళ్ళతో కలిసి దివిసీమకు వెళ్ళొస్తే హాయిగా వుండేది కదా! ఈ చెడ్డ పేరు వచ్చి వుండేది కాదప్పుడు. ఏమంటారు!

నిజం చేదుగా వుంటుంది! పోలిటిక్స్ వుండద్చుగాని వాటికితోడు కాపిని తెలివితేటలు కూడా జతపడ్డప్పుడే రాణిస్తాయి!

గత సంచికలో కళ్యాణి బొమ్మలువేసి తెగ పొగిడేశారు. ఏమిటి కథ?

మంచి డాన్సర్! ఫెళఫెళ్ళాడే ఒళ్ళుంది. గొప్పగా గౌరవిస్తుంది. చలాకీ అయిన పిల్ల!!

కళ్యాణిని పొగిడినంతగా లేతలేతగా కొత్తకొత్తగా ఎత్తులుపెంచుకున్న పక్కనున్న డాలీని అంతగా ప్రశంసించలేదేమి?

ప్రస్తుతానికి యింకా చిన్నకూన. మరో రెండేళ్ళు పోయాకగాని ప్రశంసలకు అర్హతను నిరూపించుకోలేదు. మనకలం 'ఉచితంగా' నడవదు!

ఎడిటర్స్ మెయిల్

పి. టి. మూర్తి—సామర్లకోట

కోనసీమ ఎత్తుపల్లాలు చూస్తూ సరదాగా గడపక ఫిలిం జర్నలిజంలో పడ్డారేమిటి?

అలాటివన్నీ యిక్కడ అజంతాకో ఇంపీరియల్‌కో వచ్చి పరామర్శించి పోతూనే వుంటాయి నన్ను. రాకపోతే రప్పించుకోగల శక్తికూడా వుందిగదా మనకు!

ఆడగాలికి దూరంగా వుంటాడు కృష్ణ. ఇది ఆర్యోక్తి. ఆ గాలిలేనిదే నిద్రపట్టదు మీకు. మీయిద్దరికీ యింత పొత్తు ఎలా కలిసింది?

కృష్ణ శబ్దం! ఎన్ని జన్మలనుంచో వస్తోంది యీ శబ్దానికీ నాకూ పొత్తు!

ఆర్టిస్టులతో దివిసీమకు వచ్చినప్పుడు హృదయ విదారకమైన ఆదృశ్యాల్ని చూసి నప్పుడు మీకేమనిపించింది?

శవాలన్నీ దహనమైపోయాయి గనుక బ్రతికొచ్చాం. శవాలే చూసుంటే సగం మంది మళ్ళీ మద్రాసుకు వచ్చివుండే వాళ్ళంకాదేమో!

మనిషి మనసు ఉన్నతస్థాయికి ఏసమయంలో పెరుగుతుంది?

దానికి సమయం 'యిది' అన్నదేదీ లేదు. అన్నిటా సంతృప్తి, నాకేమిటన్న భరోసా, రేపుమీద విశ్వాసం, తనబిడ్డలు తనకంటె గొప్పవారౌతారన్న నమ్మకం, మనిషి మనస్సును వున్నత స్థాయికి తెస్తాయి. అమ్మో, నేను దాచిపెట్టకపోతే నాభావితరాల బ్రతుకేమిటన్న చింతగలవాడు పరమ కుక్షింభరుడు. జీవితంలో శాంతీ సంతోషం వుండవి వాడు!

కొందరు పెద్దలకు వయస్సు పెరుగుతున్నా మనస్సు చిన్నదిగానే వుంటుంది. ఏమిటి కారణం?

పుట్టుక!

సయ్యద్ అబ్దుల్‌నబి—కరీంనగర్

ఎన్. టి. ఆర్. పరిశ్రమలు స్థాపించారు. సినిమాలు తీశారు. స్టూడియో కట్టారు. రేపు ప్రెస్ పెడతారట. ఆతర్వాత?

సంపాదించినదంతా పిల్లలకిస్తారు! ఇంకా సంపాదిస్తారు. అదీ యిస్తారు. ఇంకా సంపాదిస్తారు....!

స్వర్గం రంగయ్య—కొత్తపల్లి

మన తెలుగు తారల్లో మీకు నచ్చిన తార ఎవరు?

ప్రభ. ఆ విగ్రహం మనం చూపిందే. కాని ఆగొంతు మొన్న విన్నాను బస్సు ప్రయాణంలో. కడుకమ్మగా పాడింది పద్యాలెన్నో అలనాటి భానుమతిని తలపుకు తెస్తూ!

జి. హనుమంతరావు—గుంటూరు

జయమాలిని మీద మోజుతీరక నామిత్రు



ఆడదానికి బొడ్డు కారుకు మైలేజీ మీటర్లాటిదనీ అది సర్వీస్‌ను సూచిస్తుందనీ అన్నాం గతసంచికలో ఒక జయమాలిని రైటప్ క్రింద. ఎంత తొందరగా విప్పిపారేస్తుందో అంత స్పీడుగానూ కట్టేసుకుంటుంది చీర. అంత సిగ్గున్నది గనుకనే ఆ రైటప్ తర్వాత బొడ్డుకేదో అడ్డేసుకుంది! 'నాయుడుబావ' లో ఒక పోజు!

డొకడు సతమతమైపోతున్నాడు. ఏం చెయ్యమంటారు?

పడుకోబోయేముందు నాలుగూ పొద్దున్న లేవగానే నాలుగూ బ్రూక్‌లేక్స్ టేబ్లెట్స్ పారెయ్యండి గొంతులో కొన్నాళ్ళపాటు!

ఆర్. కె. ఎల్. నారాయణ—భీమవరం

మీ మంజులకు పెళ్ళయిపోయిందిగా! ఎందుకింకా మోజు?

లక్షసార్లు చెప్పాను ఆ సాధారణ సుందరి మామంజుల కాదనీ—మామంజులకూ సినిమాలకూ సంబంధం లేదనీ!

మోహన్‌కుమార్—విజయవాడ

చాలాకాలంగా అడుగుదామనుకుంటున్నాను అసలు యీ జర్నలిస్టు బ్రతుకు బ్రతుకుదామన్న ఆలోచన ఎలావచ్చింది మీకు? అందుకు దారితీసిన పరిస్థితులు?

పరిస్థితులూ లేవు మట్టిగడ్డాలేదు. ఆరో క్లాసు చదువుకునే రోజుల్లో ఆర్టికల్స్ రాయడం మొదలెట్టాను ఆంధ్రప్రభ వీక్లీకి. ఒక 'సెక్షన్ నిర్వహణ' అంటూ నాపేరు వేసి చెక్కులు పంపడం మొదలెట్టారు వాళ్ళు. ఇదే బాగుందనిపించింది ప్రాణానికి! దాంతో వదిలేశాను తర్దుఫారం!

క్షమించాలి! మీ కిష్కింధ నాకు నచ్చలేదు. బహుశా విడుదలకు ముందు విపరీతంగా ఎక్స్పెక్ట్ చెయ్యడం కావచ్చు కారణం. ఏమంటారు?

విపరీతంగా ఎక్స్పెక్ట్ చెయ్యకూడదు దేన్నీ. తొందరగా చప్పబడి కూర్చుంటుంది. అందుకే మరీ కొత్తచోట్ల అడ్వాన్స్‌గా చెప్పేస్తాను 'నువ్వు మరీ కొత్త. నాకా, ఆశ ఎక్కువ. నాక్కావలసింది నేను తీసేసుకుంటాను. నీక్కావలసింది సెకండ్ చెక్‌లో యిస్తాను బ్రహ్మాండంగా' అని! ఛీ, ఏం మాటలు? మరీ అంత పచ్చిగాను, అంటుంది చిన్నచిన్నగా నవ్వుకుంటూ! 'ఇంతకంటె ఏమీ వుండదు' అనుకుంటూ చదవండీసారి! ఎంతో కనిపిస్తుంది. ఎంతెంత సేపో 'చదువు' కోవచ్చు!

ఆదుర్తి సుబ్బారావు తేనెమనసుల్లో సుకన్యకు బదులుగా హేమమాలినినే సెలక్ట్ చేసుకుని వుంటే?

హేమమాలిని అక్కినేనికీ నందమూరికీ ప్రదక్షిణాలు చేస్తూవుండేది భయం భయంగా వేషాలకోసం!

మొన్నీమధ్య ప్రేమనగర్ మళ్ళీచూశాను. ఆసమర్థతంతా ఏమైపోయిందిప్పుడు అక్కినేనిలో!

ఇతర్ల ఉన్నతినిగురించిన ఈర్ష్య 'సొంతాన్ని' చంపేసి కూర్చుంటుంది! ఇతర్ల ఉన్నతిని మరింతగా కాంక్షించే ముఖంలో కొత్తకళలూరతాయి. సొంతానికి చెందిన సమర్థతలు మరింత పుంజుకుంటాయి!

బోలుసాని అంజిబాబు—జగిత్యాల

తుఫాన్ బాధితులకు శ్రీమతి ఇందిరాగాంధీ కన్నీళ్ళుతప్ప మరేమీ అందజేయలేకపోయానని బాధపడింది. కరక్టేనంటారా?

ఎలా అవుతుంది కరక్టు? టర్క్‌మెన్ గేట్లో పనిగట్టుకుని ప్రజల్ని చంపిన భూతానికి దివిసీమచూస్తే వూడిపడ్డా యీ కన్నీళ్ళు? అవి మరో వీళ్ళేవో అయివుంటాయి!

వై. హరికృష్ణ—దుమ్ముగూడెం

ఒక అమ్మాయినాతో చనువుగా మాట్లాడేది. చనువుగా వుందిగదా అని ఓ సిల్లీ జోక్ విసిరాను. దాంతో సీరియస్‌గా 'నాతో అలాఎప్పుడూ మాట్లాడవద్దని' వార్నింగ్ యిచ్చింది. ఆపరిస్థితిలో మీరైతే ఏంచేసేవారు?

సిల్లీజోక్స్ మనచేతకాదు. ఆమె చూస్తూండగా గునపం ఒకటి భూమిలో దిగేసి అటు కదిపి కదిపి మళ్ళీలాగి మళ్ళీ దిగేసేవాణ్ణి అర్థమయేంతవరకూ అయిదారుసార్లు. జోకుల్లోరాని తడి చేతల్లో వస్తుంది కొందరికి. అప్పటికీ సీరియస్‌గా ముఖంపెడితే 'ఛీ! నువ్వాడపిల్లవేనా' అంటూ గునపం అటో యిటో విసిరేసి చక్కాపోయేవాణ్ణి!

పి. రవీంద్ర శ్రీనివాస్—కొత్తగూడెం

మీరు ఇల్లుమారారుగదా? కారణం?

కలకల్లాడే సీతాకోకచిలకలుకాకుండా మూసివాయనంముత్తయిదువులూ వితంతువుల సంఖ్యా పెరిగిపోయింది పాత వీధిలో. ఇప్పుడుంటున్న ప్రాంతం పెళపెళ్ళాడుతోంది చక్కటి కళ్ళతో చిక్కటి చిరునవ్వులతో. ఈదార్నే వెడతాయి పరికిణీలూ చీరలూ హైస్కూళ్ళకూ కాలేజీలకూ!

ఎడిటర్స్ మెయిల్



గోదావరి నాసిక్‌లోంచి ప్రారంభమైనట్టు పారవశ్యం అతడి మోచేతి ఒత్తిడిలోంచి పుట్టుకొచ్చి వుంటుందిక్కడ. మోచేతి ఒత్తిడికే అంత పారవశ్యం రగిలితే ఆచెయ్యంటూ క్రమంగా క్రిందికి జారితే మంజుల మరెంత కొంకర్లు తిరిగి పోతుం దన్నది 'స్వర్గసీమ'లో చూసి పరవశించవచ్చు ప్రేక్షకులు!

కె. సత్యనారాయణ—నరసాయపాలెం

ఒకప్పుడు రాశారు మీరు కేసినో సినిమా హాల్లో మీకు తగిలిన ఛాన్సుగురించి. మొన్న మద్రాసొచ్చినప్పుడు వెళ్ళాను 'ఎయిర్‌పోర్టు' సినిమాకి. పక్కనా ముందూ వెనకా వున్నాయి సీతాకోక చిలుకలు. పొరబాటన్నట్టుగా కాలు తగి లిస్తే, ఒకళ్ళిద్దరు నొక్కడం మొదలెట్టారు. కాని, ధైర్యం చెయ్యలేక పోయాను మీరైతే ఏంచేసేవారప్పుడు?

బయటకొస్తే సిద్ధంగా వుంటాయి టాక్సీలు. మీరులేస్తే మీ వెనకాలే లేస్తారు వాళ్ళుకూడా. ధైర్యం లేక పోతే దేవుడెరుగ్గాని ఎంత పట్టుకొచ్చా రేమిటి!!

ఎం. బాబు—హైదరాబాద్

ప్రయత్నిస్తే సాధ్యంకానిది వుండదనీ, మనిషి ఓటమికి లోనుకాకూడదనీ జవా బిచ్చారు ఒకసారి. నేను ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. ఇది వన్‌వే. నాప్రయ త్నం బాగావుంది. కాని రెస్పాన్స్‌లేదు. ఏమంటారిప్పుడు?

ప్రయత్నించడానికీ రాబట్టుకుందుకూ ఆడపిల్లన్నది బావిలోపడ్డ బకెట్ అను కున్నారా! చూపు, మాట, రూపు, గుణం ఆకర్షణ ఎన్ని కొంటవాలక్కడ! పీటకితోడు కోరికున్నప్పటికీ ఆవైపు కూడా అవకాశ మేర్పడాలి బాబూ!

వి. రమేష్—కొత్తపల్లి

దీపకీ జయప్రదకీ తేడా ఏమిటి చెప్పండి?

ఆడవాళ్ళ విషయంలో పెద్ద తేడాపాడా లుండవు. రాగా పోగా కొన్ని క్వార్టర్ బాటిల్స్‌లాగా కొన్ని ఫుల్‌బాటిల్స్ లాగా కనిపిస్తాయి. జయప్రద కల్తీ లేని క్వార్టర్!

జయప్రదలో ఏముందండి, పాపం బక్క చిక్కిన ప్రాణం! కాని ప్రజలు ఆమె సినిమాలంటే పడిచస్తున్నారు. కారణం ఏమిటంటారు?

మంచి కథలూ దర్శకులూ పడ్డారామె చిత్రాలకు. దర్శకులు తీర్చిదిద్దిన కొన్ని ఆమె ధరించిన పాత్రలు ప్రేక్షకుల గుండెలమీద ముద్రవేశాయి. అంతే కాదు, ఆమె నటించిన చిత్రాలుకూడా చాలా వరకూ వరస హిట్సు. ఇవి చాలు ఒకతార ఔన్నత్యానికి!

భోగ—మునిరాజ్—కొత్తపల్లి

కొన్ని పత్రికలు పూర్తిగా మిమ్మల్ని అనుకరించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తు న్నాయి. దెబ్బతింటారా మీరు?

ఒకప్రఖ్యాతతార వూరుకుపోతూ కొంప నాకప్పజెప్పి పోయిందో రోజున. ఆమె కట్టుకునే రెండువేల ఖరీదైన చీరొకటి తీసి సగం వయస్సు చెల్లిన పనిమనిషికిచ్చాను కట్టుకోమని. తర్వాత తిరిగి తీసుకుని యిస్త్రీచేసి యధాత థంగా బీరువాలో పెట్టేశాను. దెబ్బే దైనా తినుంటే పనిమనిషి తిందేతప్ప తార ఎందుకు తింటుందట!

అగ్రనటుడు అక్కినేని కృష్ణతో నటించ డానికి ఆశ పడుతున్నాడు అన్నారు. అంత ఖర్మ అక్కినేనికి పట్టలేదంటాను. మీ జవాబు?

మీ ఖర్మకు జవాబు వాళ్ళే చెబుతారు త్వరలో. వేచి చూడండి. తినబోతూ రుచెందుకు!

కె. వెంకటేశ్వర్లు—సూరత్

మనిషి తల్చుకుంటే సాధించలేనిది లేదం టారు మీరు. కాని నాజీవితంలో నేను ఒక్కటీ సాధించుకోలేకపోయాను. ఇందు కేమంటారు?

శని మీకు పక్కింట్లోనో నాలుగోయిం ట్లోనో వుండివుండచ్చు. దురదృష్టం! ఏంచేస్తాం? అప్పుడప్పుడు అనర్థాలకు కారణమయే అడ్డమైన కొంపల్లోనూ కూర్చుంటూ వుంటాడు!

మాచర్ల ఆనంద్—తెనాలి

ఛస్తున్నాం, రోజురోజుకీ మారిపోతున్న మీభాష చూస్తుంటే. కొత్తగా మొదలెట్టారు స్పేర్‌పార్ట్సు అంటూ! అంటే ఏమిటో నిర్వచించండి?

తెలుగర్థం విడిభాగాలు. ఈమాట కంటె ఆమాటే బాగుందిగనుక అదే వాడేశాను! మనకి భాషా కుల మత స్త్రీ పక్షపాతాలు నహి!

నటుడుగా కృష్ణ సాధించినదేమిటి? ఎందు కంతగా అభిమానిస్తారు?

అతడు నటుడుకాడు. నిజాయితీపరుడు! అయిదేళ్ళనుంచి కడుతూనేవున్నాడు కృష్ణ విజయవాడలో స్టూడియో! అగ్రనటులు కిక్కురుమనకుండా కట్టేశారు. ఇదేనా కృష్ణ గొప్పతనం?

తప్పకుండా గొప్పతనమే! నేకట్టేస్తు న్నాను నేకట్టేస్తున్నాను అని కృష్ణ పదే పదే గోలచేసే వుండకపోతే వాళ్ళుకట్టి వుండేవాళ్ళా? తనుకట్టక పోతేపోయె, వాళ్ళచేత పరుగెత్తించి కట్టించినవాడు గొప్పవాడుకాడా!

కళాభారతివారు బి. ఎన్. రెడ్డిగారి సం తాప సభను ఏర్పాటుచేస్తే పరిశ్రమలో పట్టుమని యాభై మందికూడా రాలేదట, సిగ్గులేదా వారికి?

సిగ్గుంది. కాని పెట్రోల్లేదు! ఎవడిస్తా డాఖర్చు!

టి. అమరేష్ పాటిల్—గద్వాల్

నాకు జయప్రదను పెళ్ళిచేసుకుని చిలక కొట్టుడు కొట్టాలని వుంది. మీ సలహా?

పెళ్ళికానప్పుడు జరిగేది చిలక్కొట్టుడు. అదేం ఖర్మ—పెళ్ళిచేసుకున్న తర్వా తకూడా అదేచేస్తే ఏమిటిగతి ఆడ దానికి! ఇంతకీ అయినదరూ అంత పై నుండగా తీరికుండదామె పెళ్ళికి!

ఈమధ్య కృష్ణంరాజును 'సుక్షత్రియుడు' అంటూ తెగపొగిడేస్తున్నారు. ఏమైనా అమ్యా అమ్యా....యిచ్చాడా?

అమ్యా అమ్యా యిస్తే అలాఎందుకు రాస్తాను? అతనెవరో సరిగాతెలిస్తే వూరుకుంటారా పరిశ్రమను పాలించే పెద్దలందరూ!!

సయ్యద్ అబ్దుల్‌నబి—కరీమ్‌నగర్

ఒద్దని ఎంత మొత్తుకుంటున్నా వినకుండా

కాగడా ముఖ్య గమనిక కిష్కింధ

కాగడా గాని కిష్కింధగాని వన్‌మేన్ షో ఆర్టిస్టుల సంఘంతోబాటు కాగడాశర్మ తుఫాన్ పీడిత ప్రాంతాల సహాయ పర్యటనలో పాల్గొనవలసి వచ్చిన సందర్భంగా సంచికల విడుదల తేదీలు అయిదు రోజులు ముందుకు పొడిగించక తప్పలేదు. 10-12-77 కిష్కింధ 15-12-77 న విడుదల అయింది. 15-12-77 న విడుదల కావలసిన కాగడాను 20-12-77 సంచి కగా పంపిస్తున్నాము. ఇక నుంచి యథాతథంగా రెండు పత్రికలూ కూడా మామూలు తేదీలకే వెలువడతాయి. అంటే 25-12-77 కిష్కింధ అదే తేదీకీ, 1-1-78 కాగడా అదే తేదీకి మార్కెట్‌లో వుంటాయి. అసౌకర్యా నికి పాఠకులు అన్యథా భావించరని మా ఆశ. ఈ సంచిక కాగడా చేరిన తక్షణం ఏజంట్లు 25-12-77 కిష్కింధకూ 1-1-78 కాగడాకూ డిపాజిట్స్‌తో సహా పైకం పంపాలి. డిపాజిట్స్ పంపిన ఏజంట్లు బిల్లు పైకం పంపాలి. ఒక్కరోజు ఆలస్యం చేసినా కాపీలు లభించవని మనవి.

—సర్క్యులేషన్ మేనేజర్

ఎడిటర్స్ మెయిల్

మా పెద్దలు నాకు తొందరపడి పెళ్ళిచేసే శారు. నేనిప్పుడేంచెయ్యాలి?

అయ్యోపాపం! పక్కిళ్ళల్లో పడుచు కుర్రాళ్ళు లేకుండా చూసుకోండి—ఏం చేస్తాం, పరిస్థితి అలాంటిదైనప్పుడు!

ఎం. ఉషానాథ్—గద్వాల్

జయప్రద విరిసిన మల్లెయా? వాడిన గులాబీయా?

సినిమాల్లో కనిపించేవన్నీ పెర్‌ఫెక్ట్ ప్లాస్టిక్ ఫ్లవర్స్. వాడవు. విరియవు!

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ మంత్రుల్లా తెగ ప్లేటు ఫిరాయించేస్తున్నారు మీరు. ఓపక్క మంజుల మంజుల అంటూనే మళ్ళీ భానుమతి జయప్రద అంటూ ఎగ బడతారేమిటి?

మంజుల మంచి షడ్రసోపేతమైన విస్కీ తరవాత భోజనంలాటిది. అంత మాత్రంచేత పూటకోరకం టిఫిన్ ఒద్దనుకోవాలా! మనకంత త్యాగం చేత కాదు!!

గుడ్ల లక్ష్మణమూర్తి—జయపురం

నటీనటులమీద యింత నిర్మొగమాటంగా వ్యాఖ్యలు చేస్తూ వుంటారు గదా? వాళ్ళు ఏమీ అనరా?

అందులో చాలామంది మీలాటి పాఠకులే నాకు. బాణీ మారిస్తే గుద్దేస్తారు చీరలు పైకెత్తుకొచ్చి!

శర్మగారూ! మీరు రిలీజ్ అవుతున్న అన్ని సినిమాలూ చూస్తారు కదూ?

నేను చూసినవి కొన్ని రిలీజు కాలేదు. కావు కూడా! ఓ అరడ్జైవున్నాయి అలాటివి—నాలుగైదుకోట్లకు ఖరాబు పట్టి!

పెళ్ళాం పిల్లలున్న విజయకుమార్‌ను మంజుల పెళ్ళాడింది. ఇది ఎలా సాధ్యం?

ఆడదల్చుకుంటే, ఏ ఆటకైనా సరే సాధ్యా సాధ్యాలుండవు. ఇష్టపడితే చాలు ఆడేసుకోవడం ప్రశస్తం!

మిమ్మల్ని సెన్సారు బోర్డు సభ్యుడుగా వేస్తే?

సభ్యులకు నిర్ణయాధికారం వుండదు. పంపింది తీసుకుని వేరే పని చూసుకుంటారు!

బి. ఎ. జగేశ్వర్రావు—కొత్తపల్లి

చింత చచ్చినా పులుపు చావదన్నట్టు ఏడాది మీద ఏడాది పడుతున్నకొద్దీ మీ జవాబుల్లో వాడి పెరుగుతోంది. ఏమిటి ఫార్ములా?

ఫార్ములా లేదు ఏమీలేదు. మీలో ఏ తత్వం పాతుకుపోతే ఆభాష వస్తుంది! ఏ చలనమూ లేకుండా నిస్సారంగా నిర్జీవంగా బ్రతికే వాడికి 'నీతి' గురించి పట్టింపెక్కువ!

సుదర్శన్—భీమవరం

ఆడవాళ్ళు రాసే నవలల్లో ఆడవాళ్ళకి సహనం ఎక్కువని రాస్తారు. నాదృష్టిలో మగవాడికి సహనం ఎక్కువ. ఏమంటారు మీరు?

సహనం ఇటు ఎక్కువ అనిగాని అటు ఎక్కువ అనిగాని చెప్పను నేను. ఒకరి సహనమన్నది మరొకరి 'తీవ్రత' మీద ఆధారపడి వుంటుంది!

చెరుకుగడ ముక్కలుగా కోసుకుని తినే కంటె నోటితో చీల్చుకు తింటేనే బాగుంటుంది. ఎందుచేత?

ఏదైనా అంతే! డైరెక్ట్ ఎటాక్‌లో వుండే సుఖం వాసన చూడ్డంతో సరిపెట్టుకోవడంలో రాదు!

కొంతమంది తారలు తమ భర్తలు పక్కపొడి కూడా వేసుకోరని చెబుతూ వుంటారు గొప్పగా! కామెంట్ ప్లీజ్?

వాళ్ళు షూటింగులకి పోయాక వీళ్ళలో చాలామంది ఏం వేసుకుంటున్నారన్నదీ ఎవరు వేయించుకుంటున్నారన్నదీ తెలిస్తే, రాస్తే, బాధపడతారు!

మండలపు రోశయ్య—బండ్లవారిపాలెం

కొంతమంది తారలు సినిమాల్లోకి వచ్చిన కొత్తలో సన్నంగా వుంటారు. కొద్దికాలంలోనే మంచి ఎదుగుదలను పుంజుకుంటారు. ఆ తర్వాత వెనకలూ ముందులూ తెగ పెంచేసుకుంటారు. దేహంలో యీ మార్పులు ఎలావస్తాయి?

మానసికమైన సంతృప్తి ముఖంలో కళను సృష్టిస్తుంది. శారీరకమైన సంతృప్తి విగ్రహాన్ని పక్వానికి తెస్తుంది. ఆ సంతృప్తికి తరచు పలు 'ఒత్తిడులు' జతపడితే అవీయివీ మరింతగా గుల్లబారి ఎదుగుదలను ప్రస్ఫుటం చేస్తాయి. దానికి డబ్బూ కీర్తి వందిమాగధులూ జతపడితే జవజవలాడతాయి. మొత్తంమీద 'పళ్ళరసాల' ప్రభావం అందుకు ప్రధాన కారణం!

ఛత్రీ ఛత్రీలో నజ్నీన్ కట్‌డ్రాయర్లోంచి యూత్‌కు చెందిన సెక్సు బలాన్ని నిరూపించే ఎత్తు కనిపించింది స్పష్టంగా. కట్‌డ్రాయర్లో వున్న మనతారల్లో కనబడదేమి ఆ సహజమైన కాస్త ఎత్తు?

బొంబాయి కొచ్చేసి వుంటాయి అసాధనాలు కొన్ని. ఇంకా యిక్కడకు రాలేదు. సినిమాల్లో మొదటి వేషం పూర్తయే సరికే వున్న ఎత్తు కాస్తా లోపలకుపోయి ఊబి మిగుల్తుంది. ఎత్తెక్కడ చస్తుంది ఏకాస్త అయితే మాత్రం!!

సత్యప్రియ సరుకు మరీ బయట పారేసి ఫొటోలు తీయించుకుని పబ్లిసిటీ చేయించుకుంటోంది. ఏమిటీ పిచ్చి?

ఎవరిదెంత సెక్సన్న కాంపిటీషనూ ఎవరెంతగా విప్పి పారెయ్యగలరన్న పరిస్థితీ ఏర్పడిందిప్పుడు. పోటాపోటీలు పడుతున్నారు నేను బెటర్ అంటే నేనుబెటర్ అంటూ! వడ్డించిన విస్తళ్ళలా వుంటారు కొందరు కొన్నాళ్ళపాటు. తొందర్లోనే పాపం ఎంగిలాకుల్లా ఎగిరి పోతున్నారు విశ్వాస హీనుల కారణంగా! సత్యప్రియ ఎవరో ఆ ఫొటో లేమిటో నిజంగా నాకు తెలియదు!

సెక్సీగా కనిపిస్తే తప్పేమిటి? అంది విజయలక్ష్మి ఒకపత్రికలో. మీ కామెంట్?

అసలంటూ వుంటే అది చాలా అవసరం. అవీ యివీ చూపించేదాన్ని 'అలా ఓ సారొస్తావా' అని అడిగితే కూడా తప్పులేదు!

ఇంట్లో చెప్పకుండా సినిమాల్లో చేరాలని వచ్చేసింది విజయలక్ష్మి. పైకొచ్చేస్తుందా!

పైకీ క్రిందికీ అన్నది ఎదుటిపార్టీ టేస్టు మీద ఆధారపడి వుంటుంది. ఇంట్లో చెప్పకుండా వచ్చేసినా ముప్పేమీ వుండదు, అన్నీ బాగుంటే వాళ్ళే వస్తారు 'మా అమ్మే' అంటూ!!

ఎలక్షన్స్ యింక మూడు నెలల్లో వున్నాయనగా మంచి ఛాన్సు తగిలింది తుఫాన్ పేరుతో వెంగళరావు గారికి. అస్సెంబ్లీ ఎలక్షన్ల ఖర్చంతా రాబడతాడంటారా?

వచ్చే పార్లమెంటు ఎలక్షన్లకి కూడా ఢోకా వుండదు జనతా వాళ్ళకి, మీరు చెప్పిందే జరుగుతుంటే!

ఎ. వీరబ్రహ్మాచారి—మిర్యాలగూడ

ఆత్మీయుడు చిత్రంలో జయమాలిని 'చిట్టిగారి' ని చూశారా? వేళ్ళతో సైజు కూడా చూపించింది. మీ మంజులదికూడా అంతవుంటుందా?

ఉద్రేకంలో కొలతలకు అవకాశం వుండదు. అదితీరిపోయిన తర్వాత తెలుస్తుందిఆకప్పనోరు సైజెంతన్నదీ! జయమాలిని వేళ్ళతోచూపించిందా సైజు? అది అబద్దం—సగానికి తరిగిపారేసిన బూడిదగుమ్మడికాయ చెక్క అది!

తుఫాన్‌పీడితులకోసం వస్తున్న కోట్లాది విరాళాలు సక్రమంగా చేరతాయంటారా?

సక్రమంగా చేరుతుంటే కృష్ణా, గుంటూరు జిల్లాలలో అంతమంది అధికార్ల సస్పెన్షన్లు డిస్మిస్‌లూ ఎందుకట? ఎక్కడికక్కడ ఎవరికివాళ్ళు తినెయ్యగా మిగిలిన ఎంగిలాకులే చేరేలా వున్నాయి చివరికి!



కాంగ్రెస్ క్రూక్స్ జనతాగా మారినట్టు కట్‌డ్రాయర్లకూ గోచీలకూ స్వస్తి చెప్పి చీరలో దూరికూర్చుంది చక్కగా హలం. ఈ మార్పు రావుగోపాలరావుని ఎంత దెబ్బతీస్తుందన్నదీ, చీరలో దూరిన ఆ జనతా సుందరెంతకాలం అలా కులగ్గలుదన్నదీ 'గోరంతదీపం' చిత్రంలో మాత్రమే డిటేల్డ్‌గా తెలుస్తుంది!











ఆతడికి ఎవరూ మిగల్లేదు













పెరుగుపాట్లాలే పూర్తి భోజనంగా



క్షులు శ్రీ పుల్లయ్య



సహకరిస్తున్న శ్రీ పుల్లయ్య

Printed by M. Mallikarjuna Rao at Phanodaya Printers ... 1st C... ss Stre... C.I.T. N...
Editor : K. Kameswara S...

...GADA 20-12-77 R. N. No. 8223/57 16 REGD. No. M. 7567. Re. 1

తారలసంఘం సహాయపర్యటన
స్మశాన భూముల్లో పాదయాత్ర
బాధితుల జయజయధ్వానాలు
విషాద గాధలు వింతవార్తలు

